# కాలనీలో యువజన కాంగ్రెస్ ఆవిర్భవదిన వేడుకలు



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** కాలనీలో శనివారం యువజన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దిన వేడుకలు జరిగాయి. ఉదయం స్తానిక వాటర్ ట్యాంక్ కూడలిలో జరిగిన ఏర్పాటు చేసిన వేడుకల్లో, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుండెటీ రాజేష్ ముఖ్య అతిథిగా పాల్గొని, యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి, పార్టీ జన్మదిన కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..యువజన కాంగ్రెస్ పార్టీ 1960 సంవత్సరంలో స్వర్గీయ మాజీ భారత ప్రధాని ఇందిరాగాంధీ గారి చేతుల మీదుగా ఆవిర్భవించిందనారు. కాంగ్రెస్ పార్టీలో ముఖ్య పాత్రను పోషించి, అనేక పోరాటాలు చేసిన చరిత్ర యువజన కాంగ్రెస్ కు ఉందని కొనియాడారు. కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం ఇక ఈ సందర్భంగా ఆయన పట్టణ ప్రజలకు యువజన కాంగ్రెస్ పార్టీ 65వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మారెలి రాజిరెడ్డి, మల్లారెడ్డి తిరుపతి రెడ్డి. సాగర్ కుమార్, మార్క రాజు, దేవెనపల్లి చక్రపాణి, సారయ్య నాయక్, పరకాల ప్రశాంత్, ఇరికి రాజేశ్వరి, శంకర్, నవీన్, కుమార్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# యజ్ఞోపవిత ధారణ చేసిన పద్మశాలీలు



**యైటింక్లయిన్ కాలనీ.(ది క్రైమ్ న్యూస్):** పట్టణ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం నూలు (జంజీరాల) యజ్ఞోపవిత ధారణ కార్యక్రమం జరిగింది. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ఉదయం పట్టణ పద్మశాలి కుటుంబాలు, స్థానిక హనుమాన్ దేవాలయంలో వేద పండితులతో సామూహికంగా యజ్ఞోపవిత ధారణ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ పట్టణ పద్మశాలి సేవా సంఘం పట్టణ అధ్యక్షులు దేవనపల్లి చక్రపాణి, ప్రధాన కార్యదర్శి సాంబారి రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుర్మ శ్రీనివాస్, వ్యవస్థాపక అధ్యక్షులు బండారి రాయమల్లు, గౌరవ అధ్యక్షులు గుండేటి ప్రభాకర్, నాయకులు దుబ్బ కుమారస్వామి, కూరపాటి ఓదెలు, బైరి రాజేశం, దిడ్డి లక్ష్మణమూర్తి, మంతు బిక్షపతి, సత్యనారాయణ, మెరుగు రాజేశం, రవి, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** యూత్ కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోనీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో శనివారం ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ జెండా ఎగురవేశారు. ఈసందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంకూరి అవినాష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ వెన్నుముక లాంటిదని అన్నారు. పార్టీ ఇచ్చిన ఏ పిలుపునైనా యూత్ కాంగ్రెస్ తప్పకుండా పాటిస్తుందని పేర్కొన్నారు. యూత్ కాంగ్రెస్ లో పని చేసిన వారు చాలామంది ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులయ్యారని గుర్తు చేశారు. యువత రాజకీయాల్లోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భూషణవేణ సురేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు ముత్యాల నరేష్, మండల అధ్యక్షుడు జడల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమలేష్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రావణ్, ఓదెల, జూలపల్లి మండలాల అధ్యక్షులు రాహుల్, దేవేందర్, నాయకులు రాకేష్, అయూబ్, నాంసాని శ్రీనివాస్, తూముల మహేష్, పవన్ కుమార్, శ్రీనివాస్, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# స్వయంభు శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న భక్తులు



**ధర్మారం, ఆగస్ట్,9 (ది క్రైమ్ న్యూస్ ) :** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని పురాతన , స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామిని రాఖీ పౌర్ణమి రోజు భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం రోజున అనగా రేపు స్వామి వారి ఊరేగింపు ఉన్నందున అందరు ఆహ్వానతులే అని గుడి పూజారి అన్నారు. గత కొన్ని ఏళ్ల క్రితం ఉన్న స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి ని దర్శించుకోవడం చాలా ఆనందకరమని, భక్తుల కోరికలు తీర్చే వెంకటేశ్వర స్వామి, కి అన్ని ఏర్పాట్లు చేయాలని స్వామి గుట్ట పైకి భక్తులు పోవడానికి ఇబ్బందికరంగా ఉన్నందున గ్రామస్తులు భక్తులు అందరు కలిసి ఈ యొక్క స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామిని గుడి నిర్మాణం అదేవిధంగా పైకి మెట్లు కట్టి భక్తులకు అసౌకర్యంగా దారిని, అందరం కలిసి సౌకర్యం చేసుకోవాల్సిన అవసరం ఉన్నదని భక్తులు అన్నారు, ఈ కార్యక్రమంలో గుడి పూజారి బండవరపు సుమన్, బిజెపి నాయకులు దేవి రాజలింగు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పాలకుర్తి రాజేశం గౌడ్, హిందూ సనాత ధర్మ ప్రచార కర్త ఇప్పలపల్లి సురేందర్, బొమ్మవరపు వేణుగోపాలరావు, బొమ్మగాని సతీష్ గౌడ్, దేవి అజయ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు ఓరెం చిరంజీవి, లడ్డు, రాగుల మల్లేశం, దేవి అంజనేయులు, తిరుపతి నాయక్, మహేష్, తోట అనిల్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిసి గర్జనను విజయవంతం చేయాలి

## ◆ బిఆర్ఎస్ మాజీ మంత్రి కొప్పుల, జిల్లా అధ్యక్షులు కోరు కంటి చందర్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఈనెల 14వ తేదీన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జరిగే బీసీ గర్జనను విజయవంతం చేయాలని మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ పిలుపునిచ్చారు. శనివారం రోజున పెద్దపెల్లి జిల్లాలోని బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో కోరు కంటి చందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 20 నెలలు గడిచిన బీసీలకు న్యాయం చేయలేదని, కామారెడ్డి లో బిసి డిక్లరేషన్ పేరిట బీసీలను వంచించి గెలుపొందిందని, 42 శాతం బీసీ రిజర్వేషన్ల పేరిట మరొకసారి బీసీలను మోసం చేయడానికి కొత్త నాటకం ప్రారంభించిందని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడానికి బీసీ నినాదం పేరిట మరొకసారి బీసీలను మోసం చేయడానికి ముందుకు వస్తున్నదని కాంగ్రెస్ మాటలు తెలంగాణ బీసీ బిడ్డలు నమ్మేస్థితిలో లేరని, వారి ప్రయత్నాన్ని ఎండకట్టడానికి ఈనెల 14వ తేదీన కేటీఆర్ సారధ్యంలో బీసీ గర్జన సభ ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ సభకు పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాల నుండి బిఆర్ఎస్ శ్రేణులు, బీసీ సంఘం నాయకులు పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ లు మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు చేసి ఏ ఒక్క హామీని ఇంతవరకు నెరవేర్చలేదని, ఇప్పుడు బీసీలను మోసం చేయడానికి బీసీ డిక్లరేషన్ పేరిట 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కల్లబొల్లి మాటలు చెప్తున్నారని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందడానికి బీసీల అస్త్రం వాడుతున్నారని, ఈసారి వారి ఆటలు సాగవని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు, బీసీలు ఐక్యమై కాంగ్రెస్, బిజెపి లకు తగిన గుణపాఠం చెప్పాలని, ఈనెల 14న జరిగే బిసి గర్జనను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్, మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్, గంటా రాములు, గోపు ఐలయ్య యాదవ్, నారాయణదాసు మారుతి, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, ఆయా నియోజకవర్గాల టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసుల దినోత్సవం

## ◆ ఆదివాసుల హననానికి వ్యతిరేకంగా పౌర హక్కుల సంఘం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** అంతర్జాతీయ ఆదివాసుల దినోత్సవం సందర్భంగా మద్య భారతంలో జరుగుతున్న అదివాసులపై హింస వ్యతిరేకంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీప అమరుల వీరుల స్థూపం వద్ద శనివారం పౌర హక్కుల సంఘం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. సామ్రాజ్య వాదులకు, బహుళ జాతి కంపనీలకు, కార్పొరేట్ సంస్థలకు మధ్యబారతంలో అపారమైన ఖనిజ సంపదను దోచిపెట్టడం కోసం కేంద్ర బిజెపి ప్రభుత్వం అడవిలో ఉన్న ఆదివాసులను అంతం చేస్తూ హింస నిర్బంధం కొనసాగిస్తున్నదని, బస్తర్ ప్రాంతంతో 250 పోలీస్ క్యాంపులను ఏర్పాటుచేసి 8 లక్షల పారా మిలటరీ పోలీసు బలగాలు నిత్యం కుంబింగ్ లతో బూటకపు ఎన్కౌంటర్ల ద్వారా ఆదివాసులను చంపి వేస్తున్నారు. 2005 లో సల్వాజుడుం, 2009 లో ఆపరేషన్ గ్రీన్‌హంట్, 2015 లోఅపరేషన్ సమాధాన్, 24 లో అపరేషన్ కార్ పేరుతో 6నెలల పసిపాప మండ్లి సోడి నుంచి 60 సంవత్సరాల వృద్ధుల వరకు చంపివేస్తున్నారు. 13 నెలల కాలంలోనే 600 ఆదివాసి ప్రజలను ప్రభుత్వం చంపివేసింది. –ఈ మానవ హింసను నివారించుటకు అదివాసుల జీవించే హక్కుకోసం దేశంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలు, వామపక్ష పౌరులు, మేధావులు, ప్రజా తంత్ర దేశ భక్తులు అదివాసులకు మద్దతుగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొంకురి లక్ష్మణ్, బొడ్డుపెల్లి రవి పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మదన కుమారస్వామి, పౌర హక్కుల ప్రజాసంఘాల నాయకులు నారా వినోద్, ఎరుకల రాజన్న, కట్ట విశ్వనాథ్, టి రత్నకుమార్, రామిళ్ళ బాపు, గాండ్ల మల్లేష్, యాదవనేని పర్వతాలు, బండారి రాజలింగయ్య, నక్క సత్యనారాయణ, బండి శంకర్ గౌడ్, బియ్యాల స్వామి తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి కార్యాలయంలో "రక్షా బంధన్" వేడుకలు





**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం రెండవ ఏరియా జీఎం కార్యాలయంలో శనివారం రక్షా బంధన్ వేడుకలు జరిగాయి. ఉదయం ఎప్పటిలాగే విధులకు హాజరైన మహిళా ఉద్యోగులు, రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని, ఏరియా జనరల్ మేనేజర్ ఛాంబర్ లోకి వెళ్లి, జీఎం బి.వెంకటయ్య చేతికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జీఎం వెంకటయ్య మాట్లాడుతూ.. రాఖీ పౌర్ణమి కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, ఇది సోదర సోదరీమణుల మమత, పరస్పర విశ్వాసం, రక్షణ బంధానికి ప్రతీక. ఇలాంటి పండుగలు కుటుంబ ఐక్యతను, స్నేహభావాన్ని పెంపొంది స్తాయన్నారు. ఇంకా ఈ రక్షాబంధన్ వేడుకల్లో ఏరియా అఫిషియేటింగ్ ఎస్ఓ టు జీఎం ఎస్.సంతోష్ కుమార్, డీజీఎం ఐఇ మురళీకృష్ణ తదితరులు పాలుపంచుకున్నారు.

# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో

## 65వ జాతీయ యువజన కాంగ్రెస్ దినోత్సవ వేడుకలు



**ధర్మపురి, ఆగష్టు 9, (ది క్రైమ్ న్యూస్):** యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో 65వ జాతీయ యువజన కాంగ్రెస్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ధర్మపురి అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు యశోద అజయ్ కుమార్ ధర్మపురి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అప్పం తిరుపతి ఆధ్వర్యంలో ఎం.ఎల్.ఎ. క్యాంప్ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావం దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల అధ్యక్షుడు సంగనభట్ల దినేష్ మరియు వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, జక్కు రవి, పాల గణేష్, సింహరాజు ప్రసాద్, గౌతమ్, కాశెట్టి రాజు, అయ్యోరి రంజిత్, వొజ్జల లక్ష్మణ్, గాజు సాగర్, అయ్యోరి మహేష్, బాదినేని వెంకటేష్, మందుల మల్లేష్, గుడ్ల రవి, యశ్వంత్, శ్రీకాంత్, నవీన్, వెంకటేష్, మండల యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



**మానకొండూర్, ఆగష్టు 9,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలో యువజన కాంగ్రెస్ 64వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు.యువజన కాంగ్రెస్ నియోజకవర్గ,మండల అధ్యక్షులు అట్లా అనీల్, కోండ్ర సురేశ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, ఏఎంసి చైర్మెన్ మర్రి ఓదెలు యాదవ్, డైరెక్టర్ సహదేవ్, నాయకులు ఇర్ఫాన్, సాయిరి దేవయ్య, యువజన నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆదర్శంగా నిలిచేది ఆదివాసీ జాతినే...

◆ తెలంగాణాకు స్ఫూర్తి కొమురంభీం ◆ కొమురంభీం వారసులుగా ముందుకెళ్లాలే ◆ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్







**రామగిరి, ఆగస్టు 09(ది క్రైమ్ న్యూస్):-** నేటి సమాజంలో నీతిగా నిజాయితీగా ఆదర్శంగా నిలిచేది ఒక్క ఆదివాసీ జాతినేనని, ఇందుకు పలిమెల మండలవాసులే నిదర్శనమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మల్హర్ మండలం కొయ్యూర్‌లో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఆదివాసీలు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఆయన ప్రధాన కూడలిలోని కొమురంభీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆనాడు బ్రిటిష్ వాళ్లకు పన్ను ఎందుకు కట్టాలని, జల్ జంగిల్ జమీన్ అనే నినాదంతో పోరాటం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో కొమురం భీం పేరు తలవకుండా ఉద్యమం ముందుకుసాగలేదన్నారు. కొమురంభీం స్ఫూర్తితోనే తెలంగాణ సాధించుకున్నామన్నారు. మల్హర్ మండలం చూస్తే ఇక్కడ ఆదివాసీలు ఉంటారని ఎవరూ ఊహించరని, కానీ ఇక్కడ మనం కొమురంభీం విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుని ఆయన వర్ధంతి, జయంతిలతో పాటు ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారు. కొమురంబీం వారసులుగా ముందుకు వెళ్లాలని, ఆయన స్ఫూర్తిని చాటాలన్నారు. అయితే చదివేస్తే ఉన్న మతి పోతుందని, అన్నం పెట్టేవాళ్లకే సున్నం పెట్టే వాళ్లు తయారవుతున్న క్రమంలో పలిమెల వాసులు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఒక మంచి సందేశం ఇస్తారని, అలాంటి వాళ్లు ఆదర్శంగా నిలుస్తారని ఆయన అన్నారు. మల్హర్ మండలం కొయ్యూర్‌లో కొమురంభీం విగ్రహావిష్కరణ సందర్భంగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మక్క తన ధైర్యాన్ని చాటిందని, పోలీసులను ఎదురొడ్డి నిలిచిందని, అలాంటివాళ్లను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# అన్నా చెల్లెల బంధానికి ప్రతీక రాఖీ..

◆ రాఖీతో సోదరభావం పెంపొందుతుంది ◆ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్







**రామగిరి, ఆగస్టు 09(ది క్రైమ్ న్యూస్):-** అన్నా చెల్లెల బంధానికి రాఖీ ప్రతీకగా నిలుస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. రాఖీ పండుగను పురస్కరించుకుని శనివారం మంథనిలోని రాజగృహాలో ఆయన సోదరీమణులు శ్వేత, శశికళ లు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాదిగా రాఖీ పండుగకు ఒక ప్రత్యేకత ఉందని, అక్కకు, చెల్లెకు ప్రాణం పోయేవరకు తోడుగా ఉంటానని భరోసా కల్పించేలా రాఖీ కడుతారని ఆయన తెలిపారు. రాఖీ పండుగతో సోదరబావం పెంపొందుతుందని, కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు రాఖీ పండుగను ఎంతోఆనందంగా జరుపుకుంటారని అన్నారు. నాకు నీవు రక్షా...నేను నీకు రక్షా అంటూ ఆప్యాయతను చాటుతూ అన్నయ్యకు చెల్లెల్లు, తమ్ముళ్లకు అక్కలు రాఖీలు కడుతారని ఆయన వివరించారు. అనంతరం పలువురు మహిళలు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌కు రాఖీలు కట్టారు. అలాగే మంథని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పుట్ట శైలజ పలువురు నాయకులకు రాఖీలు కట్టి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంథని నియోజకవర్గ ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# పల్లెల్లోలో డ్రైనేజీ అస్తవ్యస్తం

- రోడ్డు కిరువైపులా పేరుకుపోయిన చెట్లు చెత్తాచెదారం
- సిపిఎం పార్టీ నాయకులు



**రామగిరి, ఆగస్టు 09(ది క్రైమ్ న్యూస్):-** మంథని మండలంలోని వివిధ గ్రామాల్లో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వై యాకయ్య ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా సమస్యల సర్వేలో భాగంగా సిపిఎం పార్టీ బృందం మంథని మండలంలోని పలు గ్రామాల్లో సర్వే నిర్వహించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది గ్రామల్లో పారిశుధ్యం పట్ల గ్రామ కార్యదర్శులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు సరిగా పనిచేయడం లేదని జిల్లా కలెక్టర్ పారిశుద్ధ్యం పనుల్లో నిర్లక్ష్యం వహించవద్దని తెలిపిన గ్రామపంచాయతీ అధికారులతో పాటు మండలాధికారులు కూడా గ్రామాల్లో పారిశుద్ధ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్తులు మండిపడ్డారు మురికి కాలువల్లో నీరు ఎక్కడికక్కడే నిలిచిపోతుందని రోడ్డు కిరువైపులా చెత్తాచెదారం పేరుకుపోయిందని వీధిలైట్లు కూడా అక్కడక్కడ సరిగా వెలగడం లేదని తాగునీటి ట్యాంకులో బ్లీచింగ్ పౌడర్ కలపడం లేదని ప్రజలు తమ సమస్యలను సిపిఎం పార్టీ బృందానికి తెలియజేయడం జరిగింది అధికారులకు గ్రామల్లోని సమస్యలను తెలియజేసి మండల, జిల్లాస్థాయి అధికారులు గ్రామాలను పర్యటించి సమస్యలను పరిష్కరించేలా చేస్తామని సిపిఎం పార్టీ బృందం ప్రజలకు తెలియజేయడం జరిగింది సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తో పాటు సిపిఎం పార్టీ నాయకులు బూడిద గణేష్, గొర్రెంకల సురేష్ ,మంథని లింగయ్య, తదితరులు సిపిఎం పార్టీ సర్వేలో పాల్గొన్నారు.

# రాఖీ పౌర్ణమి సందర్భంగా స్వామి వారిని దర్శించుకున్న మంత్రి అడ్లూరి





**ధర్మపురి, ఆగస్టు 9, (ది క్రైమ్ న్యూస్):** రాఖీ పౌర్ణమి సందర్భంగా శనివారం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సోదరీమణులు మరియు ధర్మపురి పట్టణ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు సహా పలువురు సోదరీమణులు మంత్రి కి రాఖీలు కట్టి శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి రాఖీ పౌర్ణమి ని ఘనంగా నిర్వహించారు.

## చెంజర్లలో ఘనంగా నూలు పౌర్ణమి.....!



**మానకొండూర్, ఆగస్టు 9,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం చెంజర్లలో శ్రావణ శుద్ధ పౌర్ణమి సందర్భంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం నూలు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కులదైవం మార్కండేయ స్వామికి పండుగను అంకితం చేస్తూ ఇండ్లలో పూజలు నిర్వహించినానంతరం ట్రాక్టర్ లో మగ్గాన్ని ఏర్పాటు చేసి పట్టువస్త్రాలు నేస్తూ గ్రామ వీధుల గుండా పద్మశాలిలు ఊరేగింపు నిర్వహించారు. కోలాటాలు, పాటలు, నృత్యాలతో ప్రసాదాలను పంచిపెడుతూ చేసిన ఊరేగింపు కన్నుల విందుగా సాగింది. కార్యక్రమంలో పద్మశాలీ సంఘ సభ్యులు,నేతన్నలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫోటో స్టూడియోను ప్రారంభించిన తుమ్మనపల్లి శ్రీనివాసరావు



**తిమ్మాపూర్, ఆగస్టు 9,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం సుభాష్ నగర్ లో శనివారం ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ ఆంజనేయులు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వీరాంజనేయ ఫొటో స్టూడియో ప్రారంభోత్సవానికి మండల మాజీ వైస్ ఎంపీపి తుమ్మనపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.కార్యక్రమంలో మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బత్తుల రాకేష్, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుంటి మధుకర్, శ్రీనన్న యువసేన సభ్యులు, ప్రెస్ క్లబ్ మెంబర్లు, రిపోర్టర్ ఆంజనేయులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చెట్లకు 'రక్షా బంధన్' వినూత్నంగా రాఖీ పండుగ



**రామగిరి, ఆగస్టు 09(ది క్రైమ్ న్యూస్):-** కల్వచర్ల గ్రామానికి చెందిన అర్జీ-త్రి ఐఎన్టియుసి సోషల్ మీడియా ఇంచార్జ్ మేకల మారుతి యాదవ్ ఆధ్వర్యంలో రాఖీ పండుగ సందర్భంగా తమ సోదరీమణులతో కలిసి చెట్లు నాటి వృక్షాబంధన్ కార్యక్రమం చేయడం జరిగింది.అనంతరం మాట్లాడుతూ అన్నదమ్ముల రక్షణ మేరకు ఎలా వారికి రాఖీ కడతామో చెట్లకు కూడా రాఖీ కట్టి వాటి సంరక్షణ బాధ్యతపై ప్రజలలో అవగాహన కల్పించడమే లక్ష్యంగా పర్యావరణహితంగా ప్రజలు నడుం బిగించి ప్రకృతి వనరులను పరిరక్షించుకోవాలని చైతన్య పరుస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలంతా ఈ కార్యక్రమం ద్వారా స్ఫూర్తి పొంది ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం, కాపాడటంలో తమవంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. చిన్నప్పటి నుంచే పిల్లలలో ఇలాంటి అవగాహన కల్పిస్తే వారి భవిష్యత్తుకు చాలా ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేకల గణేష్, పావని,కృష్ణవేణి, నవీన తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ నిజాయితీకి హాట్సాఫ్



**(ది క్రైమ్ న్యూస్) బ్యూరో:** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పోత్కాపల్లి మారుతి ఆటో యూనియన్ అధ్యక్షుడు రంగు ఆనంద్ గౌడ్ మరోసారి తన నిజాయితీని నిరూపించుకున్నాడు. తన ఆటోలో ప్రయాణించిన ఒక వ్యక్తి హడావిడిగా దిగిపోతూ తన 15 వేల రూపాయల విలువ కలిగిన సెల్ ఫోన్ ను మర్చిపోయి వెళ్ళిపోయాడు. పని ముగించుకుని ఇంటికి వచ్చిన ఆనంద్ గౌడ్ కు ఆటోలో ఫోన్ రింగ్ అవుతున్న శబ్దం వినబడడంతో దగ్గరికి వెళ్లి ఫోన్ లిఫ్ట్ చేసి పోగొట్టుకున్న వ్యక్తి పేరు రాజు అని తెలుసుకుని తిరిగి ఆ వ్యక్తి ఇంటికి వెళ్లి ఇవ్వడం జరిగింది. పోగొట్టుకున్న విలువైన సెల్ ఫోన్ తిరిగి లభించడం రాజు కుటుంబ సభ్యులు ఆనందంతో ఆనంద్ గౌడ్ నిజాయితీకి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో కూడా అనేకసార్లు తన ఆటోలో ప్రయాణించిన కస్టమర్లు మర్చిపోయిన పెద్ద మొత్తంలో డబ్బులను, విలువైన వస్తువులను తిరిగి ఇచ్చినట్టు ఆనంద గౌడ్ ది క్రైమ్ న్యూస్ కు వివరించారు. నిజాయితీ గల ఈ ఆటో డ్రైవర్ కు పలువురు అభినందనలు తెలియజేశారు.

## రహదారిని బాగుచేసుకున్న గ్రామస్తులు ..!



**ఇల్లంతకుంట, ఆగస్టు 9,(ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వల్లంపట్లలో వర్షందాటికి రహదారి కుంగడంతో ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూడకుండా మాజీ సర్పంచ్ కేతిరెడ్డి అనసూయ-వెంకటనర్సింహా రెడ్డి సహకారంతో గ్రామస్థులు శనివారం మట్టితో గుంతలను పూడ్పించి దారిని బాగు చేసుకున్నారు.బస్సులు నడవలేని స్థితిలో గత కొద్దిరోజులుగా ప్రయాణానికి గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతుండగా సమస్య పరిష్కారానికి ప్రధానంగా కృషి చేసి సోమవారం నుండి బస్సులు యథావిధిగా నడిపిస్తామని డిపో మేనేజర్ పేర్కొన్నట్లు తెలిపిన గ్రామానికి చెందిన మొగ్గం ప్రమోద్ అనే యువకుడిని పలువురు అభినందించారు. జేసిబీ,బ్లేడ్ ట్రాక్టర్ యజమానులు కుర్ర రమేష్, పండుగ భాస్కర్,కడుదుల రాజయ్య,భాషా,గుర్రం భూమిరెడ్డి ,ట్రాక్టర్ యజమానులు, గ్రామస్తులు రహదారి మరమ్మత్తు పనుల్లో పాల్గొన్నారు.

## మీకెప్పుడైనా తీవ్ర భయం, ఆందోళనగా అనిపిస్తే.. వెంటనే ఇలా చేయండి! 2 నిమిషాల్లో నార్మల్ అవుతారు

మనిషి శారీరకంగా ఎంత ఆరోగ్యంగా ఉన్నా, మానసికంగా ప్రశాంతత లేకపోతే జీవన గందరగోళంగా ఉంటుంది. సరైన సమయంలో చికిత్స తీసుకోకుంటే దీర్ఘకాలిక రుగ్మతలకు దారి తీస్తుంది. తద్వారా విపరీత ఆలోచనలతో ఆత్మహత్యలకు ప్రేరేపిస్తుంది. మితిమీరిన ఆందోళన, పని ఒత్తిడి, కుటుంబ సమస్యల గురించి అతిగా ఆలోచించడం మిమ్మల్ని మానసికంగా, శారీరకంగా అనారోగ్యానికి గురి చేస్తుంది. ఇది ఆందోళన వంటి సమస్యలను కూడా కలిగిస్తుంది. ఇది ఒక రకమైన మానసిక రుగ్మత. ఇది నిద్రను కూడా ప్రభావితం చేస్తుంది. కండరాల ఒత్తిడిని పెంచుతుంది. జీర్ణ సమస్యలు, చిరాకు, ఏకాగ్రత లేకపోవడం, తీవ్ర భయాందోళనలకు గురవుతుంటారు. దేశంలో దాదాపు 88% మంది ప్రజలు ఏదో ఒక రకమైన ఆందోళనతో బాధపడుతున్నారని ఒక అధ్యయనం వెల్లడించింది. అంటే ప్రతి 100 మందిలో 88 మంది ఈ మానసిక రుగ్మతకు గురవుతున్నారన్నమాట. కాబట్టి మీ చుట్టుపక్కల ఎవరైనా పానిక్ అటాక్‌తో బాధపడుతున్నట్లయితే, ఇలా చేయండని మానసిక వైద్యులు సలహా ఇస్తున్నారు. మీరూ పానిక్ అటాక్‌తో బాధపడుతుంటే ఎలా సహాయం చేయాలో ఇక్కడ తెలుసుకుందాం.. నీళ్లు తాగడం వల్ల వారిలో కొంత భయం, ఆందోళన తగ్గుతాయి. చల్లటి నీరు తాగడం వల్ల పారాసింపథెటిక్ నాడీ వ్యవస్థ ఉత్తేజితమవుతుంది. ఇది వ్యక్తిని శాంతింపజేయడానికి సహాయపడుతుంది. తీవ్ర భయాందోళనకు గురైతే వెంటనే చేతులు, కాళ్ళను చల్లటి నీటితో కడగాలి. అలాగే టవల్‌ను తడిపి మీ ముఖం లేదా మెడపై ఉంచుకోవాలి. ఇది భయం నుండి కొంచెం శాంతపరచడానికి సహాయపడుతుంది. మీ చుట్టుపక్కల లేదా ఇంట్లో ఎవరైనా భయాందోళనకు గురవుతున్నట్లు అనిపిస్తే.. మీరు వారి ప్రవర్తనను చూస్తే దూరంగా ఉండకండి.బదులుగాఆవ్యక్తిని సౌకర్యవంతమైన కుర్చీ లేదా సోఫాలో కూర్చోబెట్టి.. కాసేపు మీరు వారితో గడపడానికి ప్రయత్నించాలి.

## సాక్స్ లేకుండా షూస్ వేసుకుంటున్నారా? నష్టాలు ఏంటో తెలుసుకోండి!

సాధారణంగా చాలా మంది సాక్స్ లేకుండా షూస్ వేసుకుంటారు. ఇటీవలి కాలంలో కూడా యువతలో ఇలాంటి ఫ్యాషన్ ఎక్కువగా ఉంది. సాక్స్ లేకుండా షూస్ వేసుకోవడం వల్ల పాదాల్లో దుర్వాసన రావడమే కాకుండా ఆరోగ్యం కూడా పాడవుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. శరీరంలో చెమట ఎక్కువగా ఉండే భాగాలలో పాదాలు ఒకటి. అలాగే రోజంతా షూస్ వేసుకోవడం వల్ల చెమట ఎక్కువగా పడుతుంది. అందుకే దీనిని వదిలించుకోవడానికి, వాసనను నివారించడానికి, పాదాలను పొడిగా ఉంచడానికి సాక్స్ ఉత్తమం. వీటన్నింటితో పాటు, ఇది తరచుగా పాదాలకు చెమట పట్టడాన్ని నివారిస్తుంది. అందుకే సాక్స్ లేకుండా బూట్లు ధరించడం వల్ల కలిగే నష్టాలు ఏమిటి? సాక్స్ మన పాదాలను ఎలా ఆరోగ్యంగా ఉంచుతుంది? దానికి సంబంధించిన పూర్తి సమాచారం తెలుసుకుందాం. వేసవికి మాత్రమే కాకుండా శీతాకాలానికి కూడా మంచిది: సాక్స్ ధరించడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది అనేక రకాల బ్యాక్టీరియా నుండి మిమ్మల్ని రక్షిస్తుంది. అలాగే వీటిని ధరించడం వల్ల ఎలాంటి ఫంగల్ లేదా బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు దరిచేరవు. సాక్స్ వేసవిలో చెమట పట్టకుండా నిరోధించడమే కాకుండా శీతాకాలానికి కూడా మేలు చేస్తుంది. ఎందుకంటే ఆ సమయంలో సాక్స్ వేసుకోవడం వల్ల జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే ఇవి మీ పాదాలను వెచ్చగా ఉంచుతాయి. అలర్జీ సమస్య: సాక్స్ ధరించకుండా షూస్ వేసుకునే వారికి అలర్జీ సమస్య రావచ్చు. కొంతమందికి చాలా సున్నితమైన చర్మం ఉంటుంది. అందుకే అబ్బాయిలు, సాక్స్ లేకుండా బూట్లు ధరించవద్దు. లేకపోతే చాలా మందికి పాదాలకు చెమట పట్టడం, వారి పాదాలకు అనేక రకాల సమస్యలు వస్తాయి. చెమట బూట్ల లోపల తేమను మరింత పెంచుతుంది. ఇది వివిధ రకాల బ్యాక్టీరియా లేదా ఫంగల్ ఇన్ఫెక్షన్లకు దారి తీస్తుంది. కొందరికి సాక్స్ లేకుండా షూస్ వేసుకోవడం వల్ల పాదాలకు పొక్కులు వస్తాయి. ఇలాంటి సమస్య రాకుండా ఉండాలంటే బూట్లు వేసుకునే వారు సాక్స్ ధరించాలని నిపుణులు చెబుతున్నారు.

## పెసర పిండితో ఇలా చేస్తే ముఖంపై జిడ్డు, మృతకణాలు మాయం..! అదిరి పోయే అందం మీ సొంతం..



మన వంటింట్లో లభించే సహజ సిద్ధమైన పదార్థాలు మన చర్మ సౌందర్యాన్ని పెంచడమే, చర్మం ఎంతో ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. ఇందులో పెసలు మన చర్మ సౌందర్యాన్ని పెంచడంలో చక్కగా పని చేస్తుందని చెబుతున్నారు. చర్మానికి ఇది చేసే మేలు అంతా ఇంతా కాదు. చర్మాన్ని మృదువుగా చేయడంలోనూ, చర్మానికి మెరుపును ఇవ్వడంలోనూ, చక్కటి రంగు తేలేలా చేయడం లోనూ పెసర్లు చక్కగా పని చేస్తాయి. ఇందుకోసం కొద్దిగా పెసరపప్పు తీసుకుని బాగా ఎండబెట్టి పొడిలా చేసుకుని నిలువ చేసుకోవాలి. దీనిని ఫేస్ ప్యాక్ లాగా వేసుకోవాలి అనుకున్నప్పుడల్లా ఆ పెసరపిండిని వినియోగించుకోవచ్చు. రెండు టీ స్పూన్ల పెసరపప్పు పొడిని తీసుకొని అందులో కాస్త పసుపు వేసుకోవాలి. అందులో కావాల్సినంతా మోతాదులో పచ్చిపాలను కలుపుకుంటూ మెత్తటి పేస్ట్ లా తయారు చేసుకోవాలి. ఇపుడు ఆ మిశ్రమాన్ని ఫేస్ ప్యాక్‌లా ముఖానికి అప్లై చేసుకోవాలి. ఆ తర్వాత పదిహేను ఇరవై నిమిషాలకు ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి... ఇలా వారానికి రెండు మూడు సార్లు చేయడం వలన చక్కటి ఫలితాలను పొందగలరు. మూడు టీ స్పూన్ల పెసరపిండి, ఒక టీ స్పూను బియ్యప్పిండి, కొద్దిగా పసుపు వేసి దానికి రోజ్ వాటర్ కలిపి మెత్తని పేస్ట్ లా చేసుకోవాలి. తర్వాత ఆ పేస్ట్ ను ముఖానికి అప్లై చేసుకుంటూ బాగా మసాజ్ చేయాలి. ఇలా చేయడం వలన చర్మ రంధ్రాలోని మురికి, బ్యాక్టీరియా పోయి చర్మం కాంతి వంతంగా కనిపిస్తుంది. చర్మం బరకగా కనిపిస్తుంటే ఇబ్బందిగా ఉంటుంది. అలాంటప్పుడు కప్పు పెసర పిండిలో చెంచా నిమ్మరసం, చెంచా ఆలివ్ నూనె కలిపి ఆ మిశ్రమాన్ని ఒంటికి పట్టించి నలుగులా రుద్దుకోవాలి. ఇలా రోజూ చేస్తుంటే మృతకణాలు తొలగి చర్మం నునుపుగా మారుతుంది.

# కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ కక్ష

- అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- యూరియా బస్తాల కోసం అన్నదాతల అవస్థలు
- 420 హామీలతో ప్రజలను నమ్మించి గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం
- బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించిన మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్ష కట్టడంతో ఎస్సారెస్పీ ఆయకట్టు ఈ ఏడాది పడవు పడిందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. శనివారం పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పత్రికా సమావేశం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, మాజీ జడ్పీటిసి గంట రాములు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ సర్కారు కక్ష కారణంగా ఈ ఏడాది ఎస్సారెస్పీ ఆయకట్టు పడవు పడిందన్నారు.ప్రస్తుతం నీటి లభ్యత ఆధారంగా ఖరీఫ్‌లో గోదావరి బేసిన్‌లో మొత్తంగా 6 లక్షల ఎకరాలకే నీళ్లివ్వాలని నీటి నిర్వహణ కమిటీ కమిటీ నిర్ణయించిందని,రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో 55 టీఎంసీలు మాత్రమే అందుబాటులో ఉండగా, 3,93,430 ఎకరాల్లో వరి పంటకు, 78,307 ఎకరాల్లో ఆరుతడి పంటలకు నీళ్లివ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని గుర్తు చేశారు.ఎస్సారెస్పీ ఫేజ్-1 లో 9.65 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉండగా ప్రభుత్వం 2.34 లక్షల ఎకరాలకు మాత్రమే అందించింది,అంటే దాదాపు 7.3 లక్షల ఎకరాల పంటలను ఎండబెట్టే పాపానికి ఈ ప్రభుత్వం ఒడిగట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ ఆర్ ఎస్ పి కింద 6.5 లక్షల ఎకరాలకు తగ్గకుండా నీరు ఇస్తామని గత నెలలో చెప్పి, ఇప్పుడు 2.3 లక్షల ఎకరాలకు మాత్రమే నీళ్లు ఇస్తామని చెప్పడం దారుణమని అన్నారు.ఫేజ్-2 ఊసేలేదని, లక్షలాది ఎకరాల్లో నాట్లు పూర్తికావస్తున్న తరుణంలో ప్రభుత్వం ఇప్పుడు నీటి లెక్కలు ప్రకటించడం ఏంటని ప్రశ్నించారు.ఈ ఏడాది ఎస్సారెస్పీ ఆయకట్టుకే సాగునీరు దిక్కులేకుండా పోయిందని, ఎల్ఎండీ ఎగువన ఉన్న ఆయకట్టుకే పూర్తిస్థాయిలో నీరివ్వలేని దుస్థితి రాష్ట్రంలో నెలకొన్నదని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు లేకున్నా సాగునీరందించామని ప్రగల్బాలు పలుకుతూ గత యాసంగిలో ఆయకట్టుకు నీరందిస్తామని కాంగ్రెస్ ప్రకటించి తుదకు నీరివ్వలేక చేతులెత్తేసిందని అన్నారు.ఉమ్మడి పాలనలో ఏనాడూ మొత్తం ఆయకట్టులో రెండొంతుల ఆయకట్టుకు నీరందించిన దాఖలాల్లేవని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు అందుబాటులోకి వచ్చిన తర్వాత 2022 లో వానకాలం, యాసంగి కలిపి ఏకంగా 24,30,753 లక్షల ఎకరాలు సాగవడం ఎస్సార్ ఎస్పి చరిత్రలోనే రికార్డు సాధ్యమైందంటే కాళేశ్వరం ప్రాజెక్టు చలవేనని, 2019లో ప్రాజెక్టు అందుబాటులోకి వచ్చిన నాటి నుంచి గోదావరి జలాలను పరిపూర్ణంగా వినియోగించుకునే అవకాశం ఏర్పడిందని చెప్పారు.కాకతీయ కాలువనే కాదు డిస్ట్రిబ్యూటరీల కింద ఉన్న చెరువులను కూడా గత సీఎం కేసీఆర్ ప్రభుత్వం అనుసంధానించి ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా నీటితో నింపిందని, ప్రస్తుతం ఎస్సారెస్పీ, ఎల్లంపల్లి, కడెం లో 55 టీఎంసీలు ఉంటే 550 టిఎంసి నీటిని ఎన్ని ప్రాజెక్టుల్లో నింపుతారో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఈ వానాకాలం సీజన్ కు సంబంధించి.. యూరియాతో పాటు డి ఏ పి, పొటాష్, కాంప్లెక్స్, ఎస్ ఎస్ పి ఎరువులు కలిపి 22 లక్షల మెట్రిక్ టన్నులు (%ామీ%) ఇచ్చినట్లు కేంద్ర మంత్రి చెప్పారు. కానీ రాష్ట్రంలో యూరియా 9 లక్షల మెట్రిక్ టన్నులు అవసరం ఉంటే, 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇచ్చారని, ఇంకా కావాల్సిన యూరియా 5 లక్షల మెట్రిక్ టన్నులు అందాల్సి ఉందని అన్నారు.యూరియా వాడకం ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో ఎక్కువగా అవసరం ఉంటుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం, వైఫల్యంతో రాష్ట్రంలో యూరియా కొరత విలయతాండవం చేస్తున్నదని, పాస్ బుక్ ఆధార్ కార్డు చూపిస్తే ఎకరానికి ఒక బస్తా యూరియా ఇస్తున్నానని చెప్పారు.ప్రైవేటు షాపుల్లో యూరియా బస్తా కావాలంటే 266 బదులు 350 నుండి 400 వరకు అమ్ముతున్నారని, దానితో పాటు 400 రూపాయలు గంట గోళీలు, లేదా 650 రూపాయలు ట్రై గోల్డ్ తీసుకోవాలని నిబంధనలు పెడుతున్నారని గుర్తు చేశారు.ఈ పరిస్థితికి కారణం ప్రభుత్వానికి ముందుచూపు లేక పోవడమే, రేవంత్ సర్కారు రైతాంగాన్ని ఆదుకునేందుకు కాళేశ్వరం నుండి నీటిని పంప్ చేసి, రిజర్వాయర్, చెరువు నింపి ఉంటే, రైతు 4 ఎకరాలు ఉంటే 2 ఎకరాలు మాత్రమే పంట వేసిన రైతు, 4 ఎకరాల్లో సాగు చేసే వారిని అన్నారు.రైతులకు సకాలంలో ఎరువులు లేక, లోవోల్టేజ్ తో మోటార్లు, ట్రాన్స్ఫార్మర్ లు కాలిపోయి, అధికారుల చుట్టూ తిరిగితే వ్యవసాయం ఎప్పుడూ చేస్తారని, కేసీఆర్ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఎరువుల కొరత ఉండేది కాదు అన్నారు.కేసీఆర్ పాలనలో సాగు రెట్టింపైనా, ఎరువుల వినియోగం రెండింతలైనా ఎక్కడా కొరత లేకుండా చూసుకున్నారని అసలు కొరత ఎందుకు వస్తున్నది..? దీనికి పరిష్కారం ఏమిటి? వంటి అంశాలపై లోతైన పరిశీలన చేశారు. ఏప్రిల్, మేలోనే కేంద్రంతో, కంపెనీలతో చర్చలు జరిపి.. డబ్బులు చెల్లించి ఎరువులు కొనుగోలు చేశారు. యూరియా కొరత రాకుండా నాడు కేసీఆర్ రాష్ట్రంలో బఫర్‌స్టాక్‌ను 2 లక్షల టన్నుల నుంచి 5 లక్షల టన్నులకు పెంచి, ఆ మేరకు నిల్వ ఉండేలా చర్యలు తీసుకున్నారు. అయితే, ప్రస్తుత ప్రభుత్వం బఫర్‌స్టాక్‌ను 3 లక్షల టన్నులకు తగ్గించినట్టు తెలిసిందని దీంతో రైతులకు యూరియా కష్టాలు మొదలయ్యాయని అన్నారు.పంటనిల్వ చేయడానికి తెలంగాణ రాక ముందు 4 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాములు ఉండేవని, కెసిఆర్ 25 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంలను నిర్మించారని, కెసిఆర్ పాలనలో రైతు నాటి వేసినా నుండి పంట కోతల వరకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా వ్యవసాయం పండుగ లా సాగిందన్నారు.600 రోజుల రేవంత్‌రెడ్డి పాలనలో 600 మంది రైతులు ఆత్మహత్య చేసుకోవడం అంత్యంత బాధాకరమని, రైతు ఆత్మహత్యలకు రాష్ట్ర ప్రభుత్వ వైఫ్యలాలే కారణం అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రూ.49 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని మాయమాటలు చెప్పి నేటి వరకు కేవలం రూ.21 వేల కోట్లు మాత్రమే మాఫీ చేసి చేతులు దులుపుకున్నదని,అందరికీ రుణమాఫీ అయిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాల్లో జరుపుకున్నారని గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో 11 విడతల్లో రూ.72 వేల కోట్ల రైతుబంధు వేశామని అన్నారు.ఈ మధ్యలో సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ మాట్లాడుతూ 9 వేల కోట్లు ఒకేసారి ఇచ్చిన ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదని, ప్రెస్ మీట్ లో పదేపదే చెప్పడం జరిగింది, కేసీఆర్ రైతులకు ఇచ్చిన రైతు బంధు లెక్క చేబితే మీరు ఇచ్చింది ఎంతని? మంత్రి గారు లెక్కలు తెలుసుకోకుండా ప్రజల ముందు ఏది బడితే అది మాట్లాడితే అభాసుపాలవుతారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, నాయకులు జక్కుల శ్రీకాంత్, గోపు ఐలయ్య,నారాయణదాసు మారుతీ, జిట్టవేన ప్రశాంత్ కుమార్, బొడ్డుపలి శ్రీను, నిమ్మరాజుల సాగర్, హర్షన పెల్లి, శ్రీనివాస్, బుర్రి వెంకన్న, రామరాజు,రమణ, మాచర్ల నరేష్, తాటికొండ శంకర్, అత్తె చంద్రమౌళి, జక్కుల ముత్తయ్య, నూనె కుమార్, కనవేన శ్రీనివాస్, మేకల సంపత్, ఉప్పరి శ్రీనివాస్, కొట్ట భూమయ్య, ఆకుల గట్టయ్య, పెగడ శ్రీనివాస్, పుప్పాల తిరుపతి, అనిల్ గౌడ్, నారాయణ, రాజ్ కుమార్, సాన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉదయాన్నే ఖాళీకడుపుతో ఇవి రెండంటే రెండే ఆకులు తినడం అలవాటు చేసుకోండి..! క్రమంగా మ్యాజిక్ చూస్తారు..



తులసిలో యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. రోగాల బారిన పడకుండా శరీరాన్ని రక్షిస్తుంది. సీజనల్ వ్యాధులను దూరం చేయడంలో ఇవి ముఖ్యపాత్ర పోషిస్తాయి. తులసి ఆకులను తినటం వల్ల మనసును ప్రశాంతంగా ఉంచి, ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది. తులసి ఆకులు పళ్లు, చిగుళ్ళ ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు సహాయపడుతుంది. తులసి ఆకుల రసం లేదా కషాయాన్ని నోటితో పుక్కిలించి ఉమ్మేయటం వల్ల నోటి నుంచి వచ్చే వాసన తగ్గిపోతుంది. వర్షాకాలంలో తులసి ఆకులను తినడం వల్ల శ్వాసకోశ సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. ఇది శ్వాసకోశ వ్యవస్థను శుభ్రపరుస్తుంది. జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి సమస్యలను తగ్గిస్తుంది. తులసి ఆకులను నమలడం వల్ల దానిలోని పోషకాల వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇది అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది. ఆకలిని నియంత్రించడంలో కూడా ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పరగడుపునే తులసి ఆకులను తినటం వల్ల రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. మధుమేహం ఉన్నవారికి చాలా మంచిది. అంతేకాదు, తులసిలోని యాంటీ ఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. రక్తపోటును తగ్గించి, హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. తులసిలో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ కె వంటి అనేక రకాల విటమిన్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచి చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి. తులసిలో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్, ఐరన్, పొటాషియం వంటి ఖనిజాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. ఎముకల ఆరోగ్యానికి, రక్త ప్రసరణకు, నరాల ఆరోగ్యానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు.

## ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయా..? డయాబెటిస్ రోగానికి చేరువైనట్లే..



ప్రస్తుతం మారుతున్న జీవనశైలి, తప్పుడు ఆహారపు అలవాట్ల వల్ల మధుమేహం (డయాబెటిస్) కేసులు వేగంగా పెరుగుతున్నాయి. మధుమేహం ముందు పరిస్థితిని అంటే.. రోగం ప్రారంభానికి ముందు ప్రీడయాబెటిస్ అని పిలుస్తారు. మధుమేహం ప్రారంభ దశలో రక్తంలో చక్కెర స్థాయిలు సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయి.. క్రమంగా పెరుగుతుంటాయి.. అయితే.. ప్రీడయాబెటిస్‌ను గుర్తించడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఇది మధుమేహం ప్రారంభ సంకేతం.. ఈ దశలో సరైన చర్యలు తీసుకుంటే, ఈ వ్యాధిని నివారించడం సాధ్యమవుతుంది. వైద్య నిపుణుల ప్రకారం.. ప్రీడయాబెటీస్ రోగులలో రక్తంలో చక్కెర స్థాయి నియంత్రణ లేకుండా పోయే అవకాశం ఉంది.. ఇది తరువాత టైప్ 2 మధుమేహం రూపాన్ని తీసుకోవచ్చు.. సరైన సమయంలో గుర్తించడం ద్వారా డయాబెటిస్ ను నియంత్రించవచ్చు. సరైన వైద్యాన్ని తీసుకోవచ్చు.. ప్రీడయాబెటిస్ లక్షణాలు: ప్రీడయాబెటిస్ లక్షణాలు తరచుగా చాలా తక్కువగా ఉంటాయి.. ప్రజలు సాధారణంగా వాటిని విస్మరిస్తారు. కానీ అలసట, తరచుగా దాహం, ఆకలి పెరగడం, బరువులో అవాంఛనీయ మార్పులు వంటి చిన్న చిన్న సమస్యలపై శ్రద్ధ పెట్టాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఎక్కువసార్లు మూత్రవిసర్జన చేయడం, తరచుగా పుండ్లు కావడం, చూపు స్పష్టంగా లేకపోవడం, గాయాలు, దెబ్బలు త్వరగా మానకపోవడం కూడా ప్రీడయాబెటిస్ సంకేతాలే.. ఈ లక్షణాలు కనిపిస్తే, వెంటనే రక్తంలో చక్కెరను తనిఖీ చేయాలి. సమయానుకూలంగా పరీక్షలు చేయించుకోవడం - జీవనశైలిలో మార్పులు తప్పనిసరి.. ఇంకా, మంచి ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యమని వైద్యనిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా వారి కుటుంబంలో మధుమేహం ఉన్నా.. ఇలాంటి లక్షణాలు కనిపించినప్పుడు రక్తంలో చక్కెరను క్రమం తప్పకుండా పరీక్షించడం అవసరం. రెగ్యులర్ పరీక్షల ద్వారా, ప్రీడయాబెటిస్‌ను గుర్తించడం మాత్రమే కాకుండా దానిని సకాలంలో నియంత్రించవచ్చు. ప్రిడయాబెటిస్ రిస్క్ నుంచి ఇలా బయటపడండి: ఆరోగ్యకరమైన ఆహారం, పండ్లు, కూరగాయలు, గింజలు, తృణధాన్యాలు, ఆలివ్ నూనె అధికంగా ఉండే ఆహారం ప్రిడయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మరింత చురుకుగా ఉండటం, బరువు తగ్గడం, ధూమపానం మానేయడం, అవసరమైన మేరకు మందులు తీసుకోవడం ద్వారా ప్రిడయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించవచ్చు..

# ఉదయాన్నే ఖాళీ కడుపుతో అవిసె గింజలు నానబెట్టిన నీరు తాగుతున్నారా..? ఈ విషయాలు తప్పక తెలుసుకోండి..



ఒక గ్లాసు నానబెట్టిన అవిసె గింజల నీటితో మీ రోజును ప్రారంభించడం వల్ల మీ శరీరంపై గొప్ప ప్రభావాలు ఉంటాయని మీకు తెలుసా ? ఇది ఉదయం టీ, కాఫీకి ప్రత్యామ్నాయం. అవిసె గింజలు కేలరీలు, పిండి పదార్థాలు, కొవ్వు, ఫైబర్, ప్రోటీన్, థయామిన్, రాగి, మాంగనీస్, మెగ్నీషియం, భాస్వరం, సెలీనియం, జింక్, విటమిన్ ,ఐరన్, ఫోలేట్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు వంటి పోషకాలకు గొప్ప మూలం. అవిసె గింజలు అవసరమైన పోషకాలతో నిండి ఉంటాయి. కీళ్లనొప్పులు, ఉబ్బసం, క్యాన్సర్, రక్తనాళాల వ్యాధులు, అధిక రక్తపోటు, హార్మోన్ల అసమతుల్యత, హృదయ సంబంధ వ్యాధులు, డైవర్టిక్యులర్ వ్యాధి, మరెన్నో అనారోగ్య సమస్యలు ఉన్నవారికి ఖాళీ కడుపుతో నానబెట్టిన అవిసె గింజల నీరు తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. పీచుతో కూడిన అవిసె గింజలు నానబెట్టిన నీటిని ఉదయం ఖాళీ కడుపుతో తాగడం వల్ల మలబద్ధకం నుండి ఉపశమనం పొందడం తోపాటు జీర్ణక్రియ మెరుగు పడుతుంది. మీ జీర్ణక్రియలో మీకు సమస్యలు ఉంటే ఖాళీ కడుపుతో అవిసె గింజల నీటిని తాగడం ప్రారంభించండి. ఇది పేగు సమస్యలను అధిగమించడంలో మీ శరీరానికి సహాయ పడుతుంది. అవిసె గింజలు భేదిమందుగా పనిచేస్తాయి. మలబద్ధకం నుండి ఉపశమనం పొందడంలో సహాయపడతాయి ఎందుకంటే వాటిలో ఫైబర్, లిగ్నాన్స్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్. అదనంగా, ఇది అతిసారం, మలబద్ధకంతో సహా తీవ్రమైన అనారోగ్యాల చికిత్సలో సహాయపడుతుంది. నానబెట్టిన ఫ్లాక్స్ సీడ్ వాటర్ ఆరోగ్యకరమైన జుట్టును ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది. ఎందుకంటే ఇందులో విటమిన్ ఇ, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ , బి విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇది ఫ్రీ రాడికల్స్ ఏర్పడటాన్ని తగ్గించడం ద్వారా కొత్త జుట్టు పెరుగుదలను ప్రేరేపించడంలో సహాయపడుతుంది. అవిసె గింజలు చర్మాన్ని అవసరమైన పోషకాలతో నింపుతాయి. మీకు ప్రకాశవంతమైన, ఆరోగ్యకరమైన చర్మాన్ని అందిస్తాయి. వాటిలో మంచి కొవ్వులు, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, ప్రోటీన్, లిగ్నన్స్, అవసరమైన కొవ్వు ఆమ్లం ఉంటాయి. అదనంగా ఇది చర్మం చికాకును తగ్గించడంలో, మొటిమలు కలిగించే ఆండ్రోజెన్ హార్మోన్ల ఉత్పత్తిని నియంత్రించడంలో సహాయపడుతుంది. హై బ్లడ్ షుగర్ లెవెల్స్ నిర్వహించడంలో సహాయపడుతుంది. డైటరీ ఫైబర్ అధికంగా ఉండే ఫ్లాక్స్ సీడ్స్ ఇన్సులిన్, బ్లడ్ షుగర్ లెవెల్స్ ను బ్యాలెన్స్ చేయడం ద్వారా మధుమేహాన్ని నివారించడంలో సహాయపడతాయి. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఫ్లాక్స్ సీడ్స్ నీటిలో డైటరీ ఫైబర్‌లు సాధారణ ప్రేగు కదలికలు, మల విసర్జన, ప్లాస్మా టోటల్, కొలెస్ట్రాల్ తగ్గడం, మెరుగైన కొవ్వు విసర్జనను ప్రోత్సహిస్తుంది. ఇది కొలెస్ట్రాల్, అన్ని కొవ్వుల శోషణను తగ్గిస్తుంది. చివరికి తక్కువ కొలెస్ట్రాల్ ఏర్పడుతుంది. ఖాళీ కడుపుతో అవిసె గింజల నీటిని తాగడం వల్ల మీ కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉంటే తగ్గుతాయి. క్యాన్సర్ రాకుండా సహాయ పడుతుంది. అవిసె గింజలు శరీరంలోని ఈస్ట్రోజెన్‌ల జీవక్రియను మార్చడం ద్వారా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల చికిత్సలో సహాయపడే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది. మీరు కొన్ని అదనపు పౌండ్లను కోల్పోవాలని ప్రయత్నిస్తున్నట్లయితే అవిసె గింజల నీరు మీ కోసం అద్భుతాలు చేస్తుంది. రాత్రంతా నీళ్లలో నానబెట్టి ఉంచితే కాస్త ఉబ్బి, ఉదయం తింటే కడుపు నిండుతుంది. మీరు వాటిని తిన్నప్పుడు మీరు మరింత సంతృప్తి చెందుతారు. ఫైబర్ అధికంగా కలిగి ఉన్న అవిసెగింజల నీటిని తాగటం వల్ల ఆకలిని తగ్గించడంలో, బరువు తగ్గించడంలో సహాయపడతాయి.



# బెల్లం తింటే మీ శరీరంలో ఏమవుతుందో తెలుసా?

మీ రోజు వారి ఆహారంలో బెల్లం చేర్చుకోవడం మంచిదని వైద్యులు అంటున్నారు. బెల్లం పొటాషియం, మెగ్నీషియం, సోడియం వంటి ఎలక్ట్రోలైట్‌లను కలిగి ఉంటుంది. ఇవి శరీరంలో ఫ్లూయిడ్ బ్యాలెన్స్ మెయింటెన్ చేయడం, శరీరాన్ని చల్లబరచడం, డీహైడ్రేషన్‌ను నివారించడంలో సహాయపడతాయి. బెల్లం ఒక అద్భుతమైన సహజ స్వీటెనర్. దీనిని చక్కెరకు బదులుగా ఉపయోగించవచ్చు. వాటి వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. బెల్లంలో ఐరన్, పొటాషియం, కాల్షియం, జింక్, ఫాస్పరస్, కాపర్ మరియు మెగ్నీషియం పుష్కలంగా ఉన్నాయి. బెల్లం తినడం వల్ల శరీర ఉష్ణోగ్రత అదుపులో ఉండేందుకు, వేడి వాతావరణంలో శరీరాన్ని చల్లబరిచేందుకు మంచిదని వైద్యులు చెబుతున్నారు. క్యాల్షియం, ఐరన్ పుష్కలంగా ఉండే బెల్లం తీసుకోవడం వల్ల ఎముకల ఆరోగ్యానికి కూడా మంచిది. జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి రోజూ కాస్త బెల్లం తినటం



మంచిది. ఐరన్, ఫోలేట్ పుష్కలంగా ఉండే బెల్లం తినడం వల్ల ఐరన్ లోపాన్ని సరిచేసి రక్తహీనతను నివారించవచ్చు. బెల్లం తినడం వల్ల శరీరం డిటాక్సిఫై అవుతుంది. ఇది కాలేయాన్ని శుభ్రపరుస్తుంది. కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది అన్నవాహిక, ఊపిరితిత్తులు, పేగులను శుభ్రపరచడానికి పనిచేస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే బెల్లంను ఆహారంలో చేర్చుకోవడం కూడా రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. బెల్లం కలిపిన గోరువెచ్చని నీళ్లలో పొటాషియం, సోడియం పుష్కలంగా ఉండటం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. బరువు తగ్గాలనుకునే వారు తమ ఆహారంలో బెల్లం చేర్చుకోవచ్చు. ఇందులో ఉండే పొటాషియం ఎలక్ట్రోలైట్‌ను బ్యాలెన్స్ చేస్తుంది. జీవక్రియ రేటును పెంచుతుంది. తద్వారా బరువు తగ్గుతారు. అంతేకాదు, వేసవిలో శరీరంలో నీటి శాతం తక్కువగా ఉండటం వల్ల కొంతమందికి మలబద్ధకం సమస్యగా మారుతుంది. బెల్లం మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. వేసవిలో తరచూగా బెల్లం కలిపిన నీటిని తాగటం వల్ల ప్రయోజనం కలుగుతుంది. ఇందుకోసం ఒక పెద్ద గ్లాసు నీటిలో చిన్న బెల్లం ముక్కను వేసి కాస్త వేడిచేయాలి. బెల్లం కరిగిన తర్వాత, నీటిని వడకట్టాలి. నీరు చల్లారిన తర్వాత అందులో నిమ్మరసం కలుపుకుని తాగొచ్చు. ఎండలో అలిసిపోయినప్పుడు ఈ నీళ్లను ఇంట్లోనే తయారు చేసుకుని తాగటం వల్ల శరీరానికి తక్షణ శక్తి సమకూరుతుంది.. బెల్లంలో గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా ఎక్కువగా ఉంటుంది.

## ఏంటి షుగర్ ఉందని కొబ్బరినీళ్లు తాగడం లేదా..



ఎప్పుడైనా జ్వరం వచ్చినా.. నీరసంగా ఉన్నా కొబ్బరి నీళ్లు తాగితే మంచి రిలీఫ్ ఉంటుంది. సమ్మర్‌లో కొబ్బరి నీళ్లు చేసే మేలు అంతా ఇంతా కాదు. కోకోనట్ వాటర్‌లో చాలా ఆరోగ్యకరమైన పోషకాలు ఉన్నాయి. అవి శరీరాన్ని చల్లబరుస్తాయి. వేసవి తాపం నుంచి రక్షణ లభిస్తుంది. ముఖ్యంగా వేసవిలో కొబ్బరి నీళ్లు తాగితే డీహైడ్రేషన్ సమస్య నుంచి బయటపడవచ్చు. నిత్యం కొబ్బరినీళ్లు తాగితే ఎన్నో సమస్యలకు గుడ్ బై చెప్పొచ్చు. అదనంగా, చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఎనర్జీ లెవల్స్ కూడా తక్షణమే పెరుగుతాయి. లేత కొబ్బరి నీరు – అధిక రక్తపోటును తగ్గిస్తుంది: అధిక బీపీ ఉన్నవారు కొబ్బరినీళ్లు తాగితే బీపీ త్వరగా అదుపులోకి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. శాస్త్రవేత్తలు జరిపిన పరిశోధనలో ఈ వివరాలు వెల్లడయ్యాయి. లేత కొబ్బరి నీరు మధుమేహాన్ని నియంత్రించగలదు: మధుమేహం ఉన్నవారు కొబ్బరినీళ్లు తాగకూడదని భావిస్తారు. కొబ్బరి నీళ్లలో నేచురల్ షుగర్ ఉంటుంది కాబట్టి మీరు ఎలాంటి సందేహం లేకుండా కొబ్బరి నీళ్లను తాగవచ్చు. మితంగా తాగితే.. షుగర్ అదుపులో ఉంటుంది. లేత కొబ్బరి నీరు ఒత్తిడిని తగ్గిస్తుంది: ఈ రోజుల్లో చాలా మంది ఒత్తిడికి గురవుతున్నారు. ఆర్థిక సమస్యలు, ఇంటి సమస్యలు, ఉద్యోగ సమస్యలు మొదలైన అనేక రకాల సమస్యలతో ఒత్తిడికి గురవుతున్నారు. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల ఆ ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చు. లేత కొబ్బరి నీరు కాలేయ ఆరోగ్యం: కొబ్బరి నీళ్లను క్రమం తప్పకుండా తాగడం కాలేయానికి చాలా మంచిది. ఇందులోని పోషకాలు కాలేయాన్ని రక్షిస్తాయి. కాలేయ కణాలు చనిపోకుండా నిరోధిస్తాయి. లేత కొబ్బరి నీరు నిత్య యవ్వనం: కొబ్బరి నీళ్లలో వివిధ పోషకాలు ఉంటాయి. వీటిని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల చర్మ సమస్యలను నివారించుకోవచ్చు. అంతేకాగ మీరు నిత్యం యవ్వనంగా కనిపిస్తారు. కొబ్బరి నీళ్లలో యాంటీ ఏజింగ్ గుణాలు ఉన్నాయి. ఇవి వృద్ధాప్యాన్ని నివారిస్తాయి. కొబ్బరి నీళ్లను తలకు పట్టించడం వల్ల కూడా జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది!.

## గంజి నీరు తాగితే ఘనమైన లాభాలు.. ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే వేస్ట్ చేయరు..!

గంజి నీరు అధిక బరువును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. మీరు బరువు తగ్గాలనుకున్నప్పుడు హైడ్రేటెడ్‌గా ఉండటం చాలా ముఖ్యం. గంజి నీరు మీ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. రోగ నిరోధక శక్తిని పెంచుకోవడానికి గంజి నీళ్లు తాగడం మేలు చేస్తుంది. గంజి నీళ్లలో ఎక్కువ మొత్తంలో అమినో యాసిడ్స్ ఉంటాయి. ఇది శరీరంలోని కండరాల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. గంజి నీటిలో బి విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల మన శరీరానికి పోషణ లభిస్తుంది. విటమిన్ల లోపం రాకుండా చూసుకోవచ్చు. పిల్లలకు గంజి తాగిస్తే చాలా మంచిది. వారి ఎదుగుదల సరిగ్గా ఉంటుంది. పసిపిల్లలు పాలు సరిగ్గా తాగకపోతే వారికి కనీసం గంజి నీటిని అయినా తాగించాలి. దాంతో వారికి కావల్సిన ఆహారం అంది శక్తి లభిస్తుంది. పోషణ సరిగ్గా ఉంటుంది. విరేచనాలు అయిన వారు గంజి నీటిని తాగితే వెంటనే విరేచనాలు తగ్గుతాయి. విటమిన్లు, ఇతర యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉన్న గంజి నీరు చర్మ ఆరోగ్యానికి కూడా మంచిది. గంజిలో అల్లాంటన్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు.. మొటిమలను నివారిస్తాయి. అలాగే ఎమినో యాసిడ్స్ ఉండటం వల్ల..రంధ్రాలను క్లెన్స్ చేసి.. చర్మాన్ని బిగుతుగా మార్చి, కాంప్లెక్షన్ ని పెంచుతుంది. గంజి నీళ్లతో మీ ముఖాన్ని కడుక్కోవడం వల్ల మూసుకుపోయిన రంధ్రాలు తెరుచుకోవడంతోపాటు మొటిమలు రాకుండా ఉంటాయి. ఇది ముఖంపై ఉన్న నల్ల మచ్చలను పోగొట్టి, చర్మం కాంతివంతంగా, మృదువుగా మారుతుంది. బియ్యం కడిగిన నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకుంటే ముఖం కాంతివంతంగా తయారవుతుంది. అదేవిధంగా, గంజి నీరు జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. కేశ సంరక్షణలో రైస్ వాటర్ ఉపయోగించేందుకు ఒక కప్పు గంజి నీటిలో 20 గ్రాముల మెంతులు అవసరం. రాత్రంతా గంజి నీటిలో మెంతులు నానబెట్టాలి. ఆ మర్నాడు ఉదయం మెంతులను వేరు చేసి గంజిని స్ప్రే బాటిల్ పోసుకుని జుట్టు మీద స్ప్రే చేసుకోవాలి. లేదంటే, ఆ గంజినీటిని మొత్తం తలకు పట్టేలా బాగా అప్లై చేసుకోవాలి. పది నిమిషాల తర్వాత కడిగేయాలి. కేవలం గంజి నీటిని మాత్రమే తలకు అప్లై చేయడం వల్ల కూడా జుట్టు రాలడాన్ని నివారించవచ్చు. జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది.



## ఆహా..భలే మజా..! ఈ తాటి ముంజలు.. ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..



తాటికల్లు తెలియనివారుండరు.. వైద్యులు సైతం తాటికల్లుతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు. దాంతో తాటికల్లుకు ప్రస్తుతం గిరాకీ మరింతగా పెరిగింది. తాటికల్లులో ఖనిజ లవణాలు, విటమిన్‌లు సమృద్ధిగా ఉంటాయి. ఇవన్నీ శరీరానికి రోగ నిరోధక శక్తిని పెంచేందుకు దోహదం చేస్తాయి.. ఉదయాన్నే పరగడుపున స్వచ్ఛమైన తాటికల్లు తాగితే ఆరోగ్యానికి ఎంతో మేలని పెద్దలు చెబుతుంటారు. ఇప్పటికే పలు పరిశోధనల్లో కూడా తేలిపోయింది. అయితే, తాటికల్లు మాత్రమే కాదు.. ఇప్పుడు తాటి ముంజల సీజన్ వచ్చేసింది. సమ్మర్ సీజన్ వచ్చిందంటే చాలు తెల్లతెల్లటి తాటి ముంజలు ముత్యపు చిప్పల్లా మెరిసిపోతూ మనకు నోరూరిస్తాయి. చెప్పాలంటే కల్తీలేనివి, స్వచ్ఛమైన పండు ఏదైనా ఉందా అంటే.. అది తాటి ముంజలే అని చెప్పొచ్చు. అందుకే తాటిముంజలకు అంతర్జాతీయంగానూ పేరుంది. 'ఐస్ ఆపిల్స్' గా పిలుస్తారు. తాటి ముంజలతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. తాటి ముంజలలో విటమిన్ ఎ, విటమిన్ కె వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వేసవి కాలంలో శరీరం చాలా త్వరగా డీహైడ్రేషన్‌కు గురవుతుంది. అలాంటి పరిస్థితుల్లో తాటిముంజలు శరీరాన్ని హైడ్రేట్ గా మారుస్తాయి. డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్ నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి తాటి ముంజలను తినాలని నిపుణులు చెబుతున్నారు. దీన్ని తినడం వల్ల శరీరం చల్లబడుతుంది. మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. స్థూలకాయంతో బాధపడేవారు తాటిముంజలను తినాలి. ఈ పండులో క్యాలరీ కంటెంట్ చాలా తక్కువ. తాటి ముంజలు తినడం వల్ల ఎక్కువ సేపు ఆకలి వేయదు, ఎందుకంటే అందులో ఎక్కువ నీరు ఉంటుంది. పొట్ట సమస్యలకు తాటి ముంజలు ప్రభావవంతంగా పనిచేస్తాయి.. పొట్టను చల్లబరచడంలో చాలా మేలు చేస్తుంది. ఇది జీర్ణ ఎంజైమ్‌లను పెంచడం ద్వారా ఎసిడిటీ సమస్యను దూరం చేయడంలో సహాయపడుతుంది. తాటిముంజలు శరీరంలోని చక్కెర, ఖనిజాల ప్రమాణాలను సమతుల్యం చేస్తాయి. పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. దాంతో రక్తపోటు అదుపులో ఉండి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. లివర్ సంబంధిత సమస్యలను దూరం చేస్తాయి. తాటి ముంజలు తినడం వలన చెడు కొలెస్ట్రాల్ పోయి మంచి కొలెస్ట్రాల్ వృద్ధి చెందుతుంది. మహిళల్లో రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశాలను బాగా తగ్గిస్తుంది. అంతేకాకుండా ఇవి శరీరంలోని హానికర వ్యర్థ పదార్థాలను తొలగించడంలో అద్భుతంగా పని చేస్తుంది.

## సంపూర్ణ ఆరోగ్యానికి పాలు, నెయ్యి, వెన్న ఎంత మోతాదులో తీసుకోవాలో తెలుసా?




మనలో చాలా మంది పాల ఉత్పత్తులు తినడానికి ఇష్టపడరు. కానీ చీజ్ తో పిజ్జా తినడానికి ఇష్టపడతాడు. పిజ్జాతో చీజ్ తినడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. కానీ రోజు వారీ ఆహారంలో పాలు, తక్కువ మొత్తంలో జున్ను వంటి పాల ఉత్పత్తులు తింటే ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు. పాలు పోషకాల గని చాలామందికి తెలుసు. ఈ సూపర్ ఫుడ్ నుంచి జున్ను, పెరుగు, లస్సీ, నెయ్యి, వెన్న వంటి ఆహారాన్ని తయారు చేస్తారు. కానీ నెయ్యి-వెన్న, జున్ను ఎక్కువగా తినడం ప్రమాదకరం. అందుకే ఏ ఆహారం తింటే ఎలాంటి లాభాలు పొందుతారో తెలుసుకోవాలి. అప్పుడే ఆహారం సమతుల్యంగా ఉంటుంది. పాలు అధిక మొత్తంలో ప్రొటీన్లు, కాల్షియం, విటమిన్ బి12, విటమిన్ డి పాలలో ఉంటాయి. ఈ పానీయంలో ఫాస్ఫేట్, పొటాషియం కూడా ఉంటాయి. టీ, కాఫీలలో పాలు కలపడడానికి బదులు.. పాలల్లో పసుపు పొడి కలుపుకుని తాగితే ప్రయోజనాలు పొందవచ్చు. తక్కువ కొవ్వు పాలు తాగేందుకు ప్రయత్నించాలి. చీజ్‌లో ప్రొటీన్, క్యాల్షియం ఉంటాయి. చీజ్‌లో విటమిన్ ఎ, బి12, జింక్ కూడా ఉన్నాయి. ఇంట్లో తయారుచేసిన పిజ్జా, పాస్తా, శాండ్‌విచ్‌లు వంటి ఆహారాలలో చీజ్ కలపవచ్చు. పెరుగు క్యాల్షియం, ప్రొటీన్‌లతో పాటు పెరుగులో ప్రోబయోటిక్స్ అధికంగా ఉంటాయి. ఈ ఆహారం పేగు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పుల్లటి పెరుగు జీర్ణాశయంలోని మంచి బ్యాక్టీరియాను పెంచడానికి సహాయపడుతుంది. ఓట్స్, పండ్లను పుల్లని పెరుగుతో కలిపి తినవచ్చు. లేదా స్మూతీ తయారు చేసి తినవచ్చు. కానీ అందులో చక్కెర జోడించకూడదు. నెయ్యి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. నెయ్యిలో అధిక మొత్తంలో కొవ్వు, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. నెయ్యిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండెకు మేలు చేస్తాయి. ఆహారంలో కొద్ది మొత్తంలో నెయ్యి తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగవు. వెన్నజి వెన్నలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. సంతృప్త కొవ్వులు కూడా ఉంటాయి. కాబట్టి తక్కువ మోతాదులో వెన్న తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. వంటల్లో వెన్న, నెయ్యిని ఉపయోగించవచ్చు. ఆహారంలో పాల ఉత్పత్తులను వినియోగించడం వల్ల కలిగే అదన ప్రయోజనాలు పాలు, పాల ఉత్పత్తులు ఎముకల ఆరోగ్యాన్ని నిర్మించడంలో సహాయపడతాయి. పాల ఉత్పత్తులలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. అవి బలమైన, దృఢమైన ఎముకలను నిర్మించడంలో సహాయపడతాయి. పండ్లు, కూరగాయలతో పాటు పాల ఉత్పత్తులను కూడా తప్పరిసరిగా తీసుకోవాలి. ఇది అధిక రక్తపోటు ప్రమాదాన్ని నివారిస్తుంది. పేగుల ఆరోగ్యానికి ప్రోబయోటిక్స్ అవసరం. పుల్లని పెరుగు నుంచి పోషకాహారం లభిస్తుంది. పుల్లటి పెరుగు తింటే జీర్ణ సమస్యలు దూరమవుతాయి.

## సహజంగా శరీరంలో కొలెస్ట్రాల్ కరిగించే ఆహారాలు ఇవే.. తప్పక తీసుకోండి

నేటి కాలంలో అనేక మంది చిన్న వయసులోనే కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నారు. కొలెస్ట్రాల్ ప్రాథమికంగా ఒక రకమైన లిపిడ్. శరీరానికి అవసరమైన విధులు నిర్వర్తించడానికి ఇది చాలా అవసరం. ఈ కొలెస్ట్రాల్ ఈస్ట్రోజెన్, టెస్టోస్టెరాన్ వంటి హార్మోన్లను తయారు చేయడానికి సహాయపడుతుంది. ఈ కారణాల వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ ఉండటం చాలా ముఖ్యం. అయితే దీని పరిమాణం పెరిగితే మాత్రం ప్రమాదమే. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్, మంచి కొలెస్ట్రాల్ అనే రెండు రకాల కొలెస్ట్రాల్ ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్ లేదా  మొత్తం పెరిగినప్పుడు అనేక సమస్యలు వస్తాయి. ఈ కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి కొన్ని ఆహారాలు తీసుకోవాలి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఈ రోజుల్లో చాలా మంది ఓట్ మీల్ తింటున్నారు. ఇందులో కొలెస్ట్రాల్‌ను కరిగించి నియంత్రించడంలో సహాయపడే కరిగే ఫైబర్ ఉంటుంది. ఇందులో మోనోశాచురేటెడ్ కొవ్వు కూడా ఉంటుంది. అలాగే కొన్ని రకాల పండ్లు కూడా కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండెను ఆరోగ్యంగా ఉంచడంతోపాటు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. యాపిల్స్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. కాబట్టి రోజూ యాపిల్స్ తప్పక తినాలి. రెడ్ మీట్, ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ వంటి ఆహారాలను పూర్తిగా మానుకోవాలి. అవి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. అలాగే, ప్రాసెస్ చేసిన ఆహారాలు, కేకులు, కుకీలు, పేస్ట్రీలు, జున్ను, నెయ్యి, వెన్న, చీజ్, జామ్ వంటి వాటికి కూడా దూరంగా ఉండాలి. మీగడ పాలు, దానితో చేసిన ఆహారం, నెయ్యి-వెన్న వీలైనంత తక్కువగా తీసుకోవాలి. అలాగే తగినంత నీళ్లు త్రాగాలి. దానితో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం తప్పనిసరి. సరైన ఆహారాల అలవాట్లు సగం జబ్బులను నయం చేస్తుంది.

# డీసీఎం ఢీ కొట్టడం తో వ్యక్తి మృతి

**శంషాబాద్ పురపాలక పరిధిలో ఘటన**






**రాజేంద్రనగర్, ఆగస్టు 09.** డీసీఎం వాహనం ఢీకొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘ టన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శు క్రవారం చోటు చేసుకుంది. శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ మండలం తొండపల్లి గ్రామానికి చెందిన మంచెర్ల సిద్ధులు గీత దంపతులు, సిద్ధులు ఉదయం తొండుపల్లి నుండి శంషాబాద్ కు తన ద్విచక్ర వాహనపై బయలుదేరి, తొండపల్లి బస్ స్టాప్ దగ్గరకు చేరుకోగానే డీసీఎం వాహనం డ్రైవర్ అతివేగంగా నిర్లక్ష్యంతో వచ్చి బైకును ఢీకొట్టడంతో ద్విచక్ర వాహన దారుడు సిద్ధులు జాతీయ రహదారి 44 రోడ్డుపై పడిపోవడం తల చేతులకు తీవ్ర గాయాలై అక్కడక్కడే మరణించారని తెలిపారు. విషయం తెలుసుకున్న గీత ఘటన స్థలానికి చేరుకొని డీసీఎం డ్రైవర్ పేరు రంజాన్ సింగ్ గా అతనిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపారు తెలిపారు.

# గంగుల వెంకటేష్ తన.అక్కలకు రక్షాబంధన్ కట్టి శుభ శుభాకాంక్షలు తెలిపారు





**మరిపెడ** :మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో గంగుల వెంకటేష్ స్వగృహం నందు వారి అక్క తన వసతిగృహానికి గంగుల వెంకటేష్ కు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపి రాఖీని కట్టిన సందర్భంగా గంగుల వెంకటేష్ అక్క మాట్లాడుతూ రక్షాబంధన్ అంటే నువ్వు నాకు తోడు ఉండడం కాదు నేను కూడా నీకు తోడు ఉండడం అని అక్కకు ఎప్పటికీ ఏ ఆపద వచ్చిన వెన్నంటి ఉండాలని నాలాంటి అక్కలకు నువ్వు ఏ ఆపద ఉన్నా కూడా అర సెకండ కూడా ఆగకుండా అక్కడ అందరికీ న్యాయం చేకూర్చే విధంగా నువ్వు చేస్తున్న పత్రిక విలేఖరిగా న్యాయబద్ధమైనటువంటి చెల్లెల కోరికల కోసం నీ వార్తలు ప్రతి చెల్లెకు ఉపయోగపడే విధంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను అని గంగుల వెంకటేష్ వాళ్ల అక్క మాట్లాడుతూ అన్నారు ప్రస్తుతం సమాజంలో ఆడపిల్లలకు స్వేచ్ఛ అనేది లేదు ఆ స్వేచ్ఛ కోసం అహర్నిశలు కృషి చేసి ప్రతి చెల్లి కోసం అన్నలు తోడుండాలని తెలియజేస్తున్నాను అని మాట్లాడుతూ అన్నారు

# తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, శంకువార్ ప్రశాంత్ వారి అన్న విజయ్, ఆడబిడ్డలతో రక్షా బంధన్ కుటుంబ సభ్యులతో జరుపుకున్నారు..

**శంకుమార్ ప్రశాంత్ తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి....**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఆగస్టు 09)** చుంచుపల్లి మండలం రుద్రంపూర్ తిలక్ నగర్ వారి స్వగృహం నందు వారి అన్న తమ్ముళ్ల సమక్షంలో ఆడబిడ్డలు మా పిల్లల తో రాఖీ కట్టి ఆశీర్వాదాలతో కుటుంబ సభ్యులతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని శంకుమార్ విజయ్ నిమిషా కోరారు. తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి శంకుమార్ ప్రశాంత్ మాట్లాడుతూ వారి సతీమణి శంకుమార్ సౌమ్య శ్రీ ఆశీస్సులు ఎప్పటికీ ఎల్లవేళలా తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులకు ఇప్పటికీ ఉంటాయని కోరారు. ఈ కార్యక్రమంలో శంకువార్ శివరాం రఘునాథ్, రాహుల్, వినయ్, అరుణ్, లలిత శామాదేవి పూజ మౌనిక అమ్ములు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మరిపెడ మండల కుమ్మర సంఘం ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం ఆర్థిక సాయం




**మరిపెడ :**ఇటీవల మరణించిన ఉల్లేపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కొల్లి చర్మ మల్సూర్ కూతురు మణిదీప మూడవరోజు కర్మకు గాను మరిపెడ మండల కుమ్మర సంఘం నుండి 25 కేజీల బియ్యం అందజేసి వారి కుటుంబానికి పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో మరిపెడ మండల కుమ్మర సంఘం అధ్యక్షుడు కొయ్యడ రామయ్య సలహాదారులు రాచకొండ రామచంద్రయ్య మరిపెడ మండల కుమ్మర సంఘం అధ్యక్షుడు అల్వాల ఉపేందర్ ప్రజాపతి ప్రధాన కార్యదర్శి దూకుంట్ల వెంకన్న కోశాధికారి పాల బిందెల సోమయ్య అసోసియేట్ అధ్యక్షుడు బొమ్మనపల్లి రమేష్ మండల బాధ్యులు కొలి చర్మ ఉప్పలయ్య మరియు కొలీ చల్మా మహేష్ తదితరులు పాల్గొన్నారు

# చెట్టుకు రాఖీ కట్టిన కేంద్ర మంత్రి

**భోపాల్, ఆగస్టు9:** దేశవ్యాప్తంగా శనివారం రాఖీ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ఓ చెట్టుకు రాఖీ కట్టారు మంత్రి శివరాజ్. వృక్షాలు ఆక్సిజన్ అందిస్తాయని, పక్షులు..ఇతర జీవాలు కూడా చెట్లను జీవాధారంగా భావిస్తాయని ఆయన అన్నారు. చెట్టుకు రెండు రాఖీలు కట్టిన ఆయన.. హారతి కూడా ఇచ్చారు. ఆ తర్వాత కొందరు మహిళలు, అమ్మాయిలు.. మంత్రి శివరాజ్‌కు రాఖీ కట్టారు. ఆ ఆడపడుచులను ఆయన ఆశీర్వదించారు.

# 14న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

**కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్**





**(కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 09):** ఈనెల 14వ తేదీన కొత్తగూడెం ఏరియా జీఎం ఆఫీస్ ముందు నిర్వహించే ధర్నా జయప్రదం చేయాలని ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పిలుపునిచ్చారు. ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో జరిగే ఈ ధర్నాకి కార్మికులంతా పెద్ద సంఖ్యలో హాజరై కార్మికుల సమస్యలపై గళం విప్పాలన్నారు. శనివారం ఏరియాలోని జీకే ఓసి లో రజాక్ పర్యటిస్తూ కార్మికులతో కలిసి మాట్లాడారు, ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాలతో కార్మికుల పెండింగ్ సమస్యల సాధన లక్ష్యంగా ఈనెల 14వ తేదీన ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు గోపు కుమారస్వామి, విప్లవ రెడ్డి,భీముడు,పోశం శ్రీనివాస్, కొమురయ్య భరత్ సీతారామరాజు వసంత కుమార్ నాగమోహన్ దుర్గా సింగ్, రవీంద్ర రావు,లక్ష్మణ్ రాజు, రవీందర్, ఎస్ శ్రీనివాస్, రెడ్డి, గౌస్ తదితరులు పాల్గొన్నారు

# అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి



**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి రాఖీ కట్టిన మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజ్**





**రాజేంద్రనగర్, ఆగస్టు 09,** అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని జెడ్పిటిసి నీరటి తన్వీరాజ్ ముదిరాజ్ దంపతులు రాఖీ పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి ఎమ్మెల్యే చేతికి రాఖీ ని కట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి అనగానే అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీక ఎంతో గొప్పగా తన కుటుంబ సభ్యులతో కలిసి అన్నాచెల్లెళ్ల ఆప్యాయతను అనురాగాన్ని పంచుకున్నటు వంటి పండుగ రాఖీ పౌర్ణమి అని ఆయన అన్నారు. అన్నా చెల్లెళ్ల బంధం ఎప్పటికి సుఖ సంతోషాలతో ప్రేమ ఆప్యాయతలతో అనురాగాలతో కొనసాగాలని కోరుతున్నామని అన్నారు.

# పోకిరీల బెండు తీస్తున్న షీటీమ్స్

**న్యూఢిల్లీ, ఆగస్టు9:** ఆడాళ్ల జోలికి వస్తే తోలు తీస్తామంటున్నారు హైదరాబాద్ షీ టీమ్స్. నిత్యం పబ్లిక్ ప్లేసుల్లో మారు వేషాల్లో గస్తీ కాస్తూ ఆకతాయిలను అదుపులోకి తీసుకుంటున్నారు. తాజాగా మహిళలను పబ్లిక్ ప్రదేశాల్లో వేధించిన 33 మందిని సైబరాబాద్ షీ టీమ్స్ అరెస్ట్ చేశాయి. ఆగస్టు 3 నుంచి 8వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్‌లో ఈ అరెస్టులు జరిగాయి. వివిధ సోర్సుల ద్వారా మహిళల నుంచి వచ్చిన 25 ఫిర్యాదులకు షీ టీమ్స్ తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాయి. అంతే కాకుండా, కాపురంలో విబేధాలతో సతమతం అవుతున్న 21 జంటలకు ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్లలో కూర్చోబెట్టి మాట్లాడి, సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేశారు. జూలై నెలలో మాత్రమే షీ టీమ్స్ 49మందిని అరెస్ట్ చేశారు. 48 పెట్టి కేసులు నమోదు చేసి, అందరికీ కౌన్సెలింగ్ ఇచ్చారు. మహిళా బాధితుల నుంచి 30 ఫిర్యాదులు అందుకుని.. వాటిపై తక్షణ చర్యలు చేపట్టారు. మహిళలు, బాలికల భద్రత కోసం 64 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సైబరాబాద్ ఉమెన్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్‌లో 5 కౌన్సెలింగ్ సెషన్లు కూడా ఏర్పాటు చేశారు. సైబరాబాద్ షీ టీమ్స్ 24 గంటలూ అప్రమత్తంగా ఉంటూ.. మహిళల భద్రత కోసం కట్టుబడి ఉన్నాయని అధికారులు వివరించారు. ఎలాంటి సమస్యలు ఉన్నా మహిళలు నిరభ్యంతరంగా షీ టీమ్స్‌ను సంప్రదించాలని.. కోరితే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# సింహాచలం వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆభరణాల తనిఖీ

**విశాఖ,ఆగస్టు9:** సింహాచలం వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆభరణాలను ఫైవ్‌మాన్ కమిటీ సభ్యులు తనిఖీలు చేస్తున్నారు. గత ఏడాది కడప ప్రాంతానికి చెందిన ప్రభాకరాచారి అప్పన్న భక్తులు సమర్పించిన రజిత, స్వర్ణ ఆభరణాల తూనికల్లో తేడాలున్నాయని, కొన్ని ఆభరణాలు మాయమయ్యాయని, వాటి నిజాలు నిగ్గు తేల్చాలని దేవదాయశాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో అప్పటి దేవదాయశాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ కె.సుబ్బారావు విచారణకు ఆదేశించారు. ఈ మేరకు దేవదాయశాఖ జ్యువలరీ వెరిఫికేషన్ ఆఫీసర్ పల్లం రాజు ఈ ఏడాది జనవరి 17, 18 తేదీల్లో రికార్డులను పరిశీలించా రు. ఆలయం, పద్మనిధి, ట్రెజరీలో ఆభరణాలను తూనికలు వేసి రికార్డులను సిద్ధం చేశారు. కానీ ఆభరణ ప్రదర్శనశాలలోని వస్తువులు తనిఖీ చేయలేదు. ఈ నేపథ్యంలో ప్రక్రియను పూర్తిచేయాలని విజయనగరం మాన్సాస్, అరసవల్లి దేవస్థానం ఈఓ ప్రసాద్ చైర్మన్‌గా ఫైవ్‌మాన్ కమిటీని నియమించారు. ఈ మేరకు ఫైవ్‌మాన్ కమిటీ శనివారం ఆభరణాలు తనిఖీలు చేపట్టారు.

# 1,50,159 కోట్లకు పెరిగిన భారత రక్షణరంగ ఉత్పత్తులు

**న్యూఢిల్లీ, ఆగస్టు9:** భారతదేశ వార్షిక రక్షణ ఉత్పత్తి 2024–25 ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో రూ.1,50,590 కోట్లకు పెరిగింది. ఇది 2023–24లో ఉన్న రూ.1.27 లక్షల కోట్లతో పోలిస్తే 18 శాతం వృద్ధిని సూచిస్తుంది. అంతేకాదు, ఈ పెరుగుదల 2019–20 ఆర్థిక సంవత్సరం నుండి చూస్తే, ఏకంగా 90 శాతం వృద్ధిని ప్రతిబింబిస్తుంది. అప్పట్లో దీని విలువ రూ.79,071 కోట్లుగా ఉంది. ఈ మైలురాయిని సాధించడంలో రక్షణ ఉత్పత్తి శాఖ, ఇంకా డీపీఎస్‌యులు, ప్రభుత్వ రంగ తయారీదారులు, ఇంకా ప్రైవేట్ పరిశ్రమలతో సహా అందరి సమిష్టి కృషిని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసించారు. ఇది భారతదేశ రక్షణ పారిశ్రామికరంగ పెరుగుదలకు స్పష్టమైన సూచికగా మంత్రి అభివర్ణించారు. ఢిల్లీలో ఈ మేరకు రక్షణ మంత్రి వివరాలు వెల్లడించారు. మోదీ సర్కారు తీసుకొచ్చిన ఆత్మనిర్భర్ భారత్ కింద రక్షణ తయారీలో స్వయం సమృద్ధిని ఈ పెరుగుదల నొక్కి చెబుతోందని కేంద్ర మంత్రి అన్నారు. దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం, భారతదేశ అవసరాలను తీర్చడమే కాకుండా ఎగుమతుల సామర్థ్యాన్ని బలోపేతం చేసే రక్షణ పారిశ్రామిక సముదాయాన్ని సృష్టించడంపై చూపిన ప్రాధాన్యత ఈ సానుకూల ఫలితాలను అందించిందని మంత్రి తెలిపారు. డీపీఎస్‌యులు, ఇతర ఆయుధాలు మొత్తం ఉత్పత్తిలో దాదాపు 77 శాతం వాటాను కలిగి ఉండగా, ప్రైవేట్ రంగం 23 శాతం వాటాను కలిగి ఉంది. 2023–24 ఆర్థిక సంవత్సరంలో 21 శాతం నుండి 2024–25 ఆర్థిక సంవత్సరంలో 23 శాతానికి పెరిగిన ప్రైవేట్ రంగం వాటా, దేశ రక్షణ పర్యావరణ వ్యవస్థలో తన పాత్రను వెల్లడిచేస్తుంది. గత దశాబ్దంలో విధాన సంస్కరణలు, వ్యాపార సౌలభ్యాన్ని మెరుగుపరచడం, స్వదేశీ తయారీపై వ్యూహాత్మక ముందుచూపు కారణంగా రక్షణ పరిశ్రమలోని ప్రభుత్వ, ప్రైవేట్ విభాగాలు రెండూ స్థిరమైన వృద్ధిని ప్రదర్శించాయి.

# ప్రమాదానికి గురైన రక్షణ విమానం

**ముంబై, ఆగస్టు9:** మహారాష్ట్రలో ప్రమాదం చోటు చేసుకుంది. పూణె జిల్లాలోని బారామతి విమానాశ్రయం సమీపంలో శనివారం ఉదయం ఓ శిక్షణ విమానం ప్రమాదానికి గురైంది. అయితే, అదృష్టవశాత్తూ ఎవరికీ ఎలాంటి గాయాలూ కాలేదు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం 8 గంటల సమయంలో శిక్షణ విమానం గాల్లో ఉండగా అందులోని టైర్లలో ఒకటి దెబ్బతిన్నట్లు పైలట్ గుర్తించారు. దీంతో విమానాన్ని అత్యవసరంగా ల్యాండ్ చేసేందుకు ప్రయత్నించారు. అయితే ల్యాండింగ్ తర్వాత ముందు చక్రం ఊడిపోయింది. దీంతో విమానం ట్యాక్సీవే నుంచి అదుపుతప్పి ఎయిర్‌పోర్ట్ అవతలివైపుకు దూసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలూ కాలేదని చెప్పారు. ఈ ప్రమాదం నుంచి పైలట్ సురక్షితంగా బయటపడ్డట్లు వివరించారు.

# మంగళగిరి మహిళలే నా అక్కచెల్లెళ్లు: లోకేశ్

**గుంటూరు,ఆగస్ట్9:** సోదరి లేని తనకు మంగళగిరి మహిళలే అక్కాచెల్లెళ్లు అని మంత్రి లోకేష్ అన్నారు. శనివారం రాఖీ పండుగను పురస్కరించుకొని ఉండవల్లిలోని మంత్రి నివాసంలో మంత్రి లోకేష్‌కు మంగళగిరి మహిళలు పెద్ద ఎత్తున వచ్చి రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ... రాఖీకట్టి తనకు అందించిన ఆశీస్సులు కొండంత బలాన్నిచ్చాయన్నారు. మంగళగిరి ఆడబిడ్డలందరికీ నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను. మంగళగిరిలో త్వరలోనే మరో విడత ఇళ్ల పట్టాలు అందించేందుకు ఏర్పాట్లు- చేస్తున్నాం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో 200 అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించాం. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, విద్యుత్, గ్యాస్ పైప్‌లైన్ల ఏర్పాటు–, 100 పడకల ఆసుపత్రి, స్వర్ణకారుల కోసం జెమ్స్ అండ్ జ్యువెలరీ పార్కు వంటివి పురోగతిలో ఉన్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లన్నీ అభివృద్ధి చేస్తున్నాం. మహా ప్రస్థానం పేరుతో శ్మశాన వాటికల నిర్మాణం, పార్కుల అభివృద్ధికి చర్యలు చేపట్టాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా మంగళగిరి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం ‘ అని అన్నారు.

# పోలీసులకు రాఖీ కట్టిన హోంమంత్రి అనిత

**విశాఖపట్టణం,ఆగస్ట్9:** రక్షాబంధన్ పండుగ సందర్భంగా విధి నిర్వహణలో ఉన్న పోలీసులకు హోం మంత్రి అనిత రాఖీ కట్టారు. విశాఖ ఎంవీపీ కాలనీ నుంచి ఉషోదయ జంక్షన్ వరకు మంత్రి అనిత ఆటోలో ప్రయాణించారు. ఆటోడ్రైవర్ గిరీష్ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయనకు కూడా రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న కానిస్టేబుల్ కొర్లయ్యను పరామర్శించి రాఖీ కట్టారు.

# ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డిపై కేసు నమోదు

**కడప,ఆగస్ట్9:** వైసిపి కడప ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డితో పాటు- పలువురు వైసీపీ నేతలకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక నేపథ్యంలో అక్కడ పరిస్థితులు ఉద్రిక్తంగా మారిన సంగతి తెలిసిందే. మరోవైపు, పులివెందుల మండలం తుమ్మలపల్లికి చెందిన విశ్వనాథరెడ్డి వైసీపీని వీడి టీడీపీలో చేరారు. అయితే పార్టీ మారినందుకు అవినాష్ రెడ్డి, ఆయన తండ్రి వైఎస్ భాస్కరరెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి, అవినాశ్ పీఏ రాఘవరెడ్డిలతో పాటు– తమ గ్రామానికి చెందిన గంగాధర్ రెడ్డిలు తనను తీవ్రంగా బెదిరించారని విశ్వనాథరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫోన్ కాల్ డేటాను కూడా పోలీసులకు అందజేశారు. విశ్వనాథరెడ్డి ఫిర్యాదు మేరకు పులివెందుల పోలీసులు కేసు నమోదు చేశారు. 41ఏ కింద నిందితులకు నోటీ–సులు ఇచ్చారు. మాజీ మంత్రి వివేకా హత్య కేసులో నిందితులుగా ఉన్న భాస్కరరెడ్డి, శివశంకర్ రెడ్డి బెయిల్ షరతుల మేరకు హైదరాబాద్ లో ఉన్నారు. దీంతో, పులివెందుల పోలీసులు హైదరాబాద్ కు వెళ్లి వారికి నోటీ–సులు అందించారు. మూడురోజుల్లో వివరణ ఇవ్వాలని నోటీ–సులో పేర్కొన్నారు. మిగిలిన నిందితులకు పులివెందులలోనే నోటీ–సులు అందించారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా చూడండి:జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్







**మెదక్,ఆగస్టు09:**విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. శనివారం రోజుపాపన్నపేట మండల పరిధిలోని మిన్పూర్ 220/132/33 కెవి.విద్యుత్ సబ్ స్టేషన్ ను కలెక్టర్ పరిశీలించారు. అక్కడ జరుగుతున్న విద్యుత్ సరఫరా,నిర్వహణ ఏర్పాట్ల గురించి ఆరా తీశారు. విద్యుత్ సరఫరాకు సంబంధించిన పరికరాలు, నిర్వహణ ఏర్పాట్లు,భద్రతా చర్యలు మొదలైన వాటిని పరిశీలించారు.సబ్ స్టేషన్ లోని సాంకేతిక పరికరాల పనితీరును పరిశీలించి, అవసరమైన సూచనలు చేశారు.సబ్ స్టేషన్ లోని సాంకేతిక సిబ్బందికి కొన్ని సూచనలు చేశారు.విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా చూడాలని,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈకార్యక్రమంలో సంబంధిత విద్యుత్ శాఖ సిబ్బంది,ఆపరేటర్ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులతో" కిక్కిరిసిన ఆర్టీసీ బస్టాండ్

**ప్రయాణికులపై ఆర్టీసీ చార్జీల మోత.**
**హైదరాబాద్ కు అదనంగా 30 రూపాయల పెంపు.**
**మూడు రోజులపాటు ఇలాగేనే కొనసాగుతాయని తెలిపిన ఆర్టీసీ సిబ్బంది**





**షాద్ నగర్ ఆగస్ట్ 09'**అదును చూసి దెబ్బ వేయడం అంటే ఇదే.ఓవైపు మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్న ప్రభుత్వం అదే రీతిలో పురుష ప్రయాణికులపై అదనపు భారాన్ని మోపుతూ ఖజానాను నింపుకునేందుకు చర్యలు చేపట్టింది పండుగలు వచ్చాయంటే జేబులకు తూట్లు పడే విధంగా ఆర్టీసీ చార్జీల మోతను మోగిస్తున్నారు ప్రయాణికులు ఊహించని రీతిలో ఏకంగా 30% నుంచి 40% మేరా చార్జీలను పెంచి అదనపు భారాన్ని మోపుతున్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రయాణికుల తాకిడి అధికంగా ఉంటుందని భావించిన తెలంగాణ ఆర్టీసీ చార్జీల పెంపుకు తెరలేపింది. షాద్ నగర్, హైదరాబాద్ ల మధ్య ఏకంగా 30 రూపాయలు పెంచా రు. సాధారణ రోజుల్లో 80 రూపాయలు ఉండగా పండుగ సందర్భంగా ఏకంగా 30 రూపాయలు పెంచడానికి ప్రయాణికులు తీవ్రంగా తప్పుపడుతున్నారు. ఓవైపు ఉచిత ప్రయాణం అంటూనే మరోవైపు చార్జీలను ఇష్టానుసారంగా పెంచడం దేనికి నిదర్శనమని ప్రశ్నిస్తున్నారు. అదేవిధంగా షాద్ నగర్ డిపో నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ బస్సుల్లో సైతం చార్జీలను పెంచారని ప్రయాణికులు వాపోతున్నారు. ఇదిలా ఉంటే రాఖీ పౌర్ణమి సందర్భంగా నగర,పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి ఆడపడుచులు తమ రాకపోకలు సాగించడంతో షాద్ నగర్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణ ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. బస్సుల కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్సుల రాక కోసం గంటల తరబడి నిరీక్షించారు. పలు ప్రాంతాలకు వెళ్లే బస్సుల వివరాలు తెలియకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు ఇది ఇలా ఉంటే ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా శాఖ పరమైన చర్యలు తీసుకుంటున్నామని ఆర్టీసీ అధికారులు తెలిపారు ప్రస్తుతం ఆర్టీసీ బస్టాండ్ లో 90 బస్సులు కొనసాగుతుండగా అదనంగా మరో 30 బస్సులు కొనసాగుతున్నాయని అయినా కూడా ప్రయాణికుల తాకిడి ఎక్కువగా ఉందని తెలిపారు ఆర్టీసీ అధికారులు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసి గిరిజన హక్కుల దినోత్సవం

**అడవులు, పోడు భూముల నుండి గిరిజనులను గెంటివేయడాన్ని ఆపాలి**
**రాజ్యాంగ హక్కులను కాపాడాలి**
**మన సంస్కృతి,భాష, ఆచారాలను కాపాడుకోవాలి**
**పాలకులు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాల అమలు కోసం పోరాడాలి**
**హక్కుల కోసం ఐక్యమవుదాం భవిష్యత్తు కోసం పోరాడుదాం**
**గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా హరి నాయక్**




**-గార్ల** :మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలోని మర్రిగూడెం తండా, ముత్తితండా గ్రామాలలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. బానోత్ చంధ్యా నాయక్ గిరిజన సంఘం జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా హరినాయక్ పాల్గొని మాట్లాడుతూ 1994లో ఐక్యరాజ్యసమితి నిర్ణయంతో ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచ వ్యాప్తంగా గిరిజన హక్కుల దినోత్సవం జరుపుకుంటున్నాం. ఇది కేవలం జ్ఞాపక దినం కాదు మన హక్కులు, భూములు, అడవులు, సంస్కృతి, భాష, ఆచారాలను కాపాడుకునే సంకల్ప దినం అని అన్నారు.ప్రస్తుతం గిరిజనుల భూములు, అడవులు, హక్కులు పెట్టుబడిదారులు, కార్పొరేట్ల చేతికి వెళ్లే ప్రమాదంలో ఉన్నాయి. మన సంప్రదాయ జీవన విధానాన్ని, ప్రకృతి ఆరాధనను, మన భవిష్యత్తు తరాల స్వేచ్ఛను కాపాడటం మన అందరి బాధ్యత అన్నారు.కొమరం భీమ్ – సేవలాల్ మహారాజ్ – తాను నాయక్ స్ఫూర్తితో ఐక్యమై, గిరిజన హక్కుల కోసం కలిసికట్టుగా పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు బానోత్ వీరన్న,భూక్యా రవి, రూప్ సింగ్, బానోతు బుజ్జి,భూక్యా సక్కి,అనిత మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# టిడబ్ల్యూజే మహబూబాద్ జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన బానోతు లక్ష్మణ్ నాయక్

**జర్నలిస్టు సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తా**
**సైన్యంలో నిలబడి రాజుని నేను**
**మీ కష్టాల్లో ముందుండి నడిపే మిత్రుని**




**మహబూబాబాద్ :**మహబూబా జిల్లాలోని గిరిజన జర్నలిస్టుల హక్కుల సాధన కోసం సంక్షేమమే లక్ష్యంగా టిడ బ్ల్యూజేఏ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా మున్సిపాలిటీ ఐ ఎం ఏ హాల్ నందు నిర్వహించిన గిరిజన 33 తెగల జర్నలిస్టుల ద్వితీయ మహాసభ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో గిరిజన రిపోర్టర్లు హాజరై తమ ఐక్యతను చాటారు. ప్రజాస్వామ్యంలో జర్నలిజం ఒక మూల స్తంభం లాంటిది. ముఖ్యంగా గిరిజన ప్రాంతం అయిన మహబూబాబాద్ లో మారుమూల ప్రాంతాల సమస్యలను వెలుగులోకి తెస్తున్న గిరిజన జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనివి. కొంతమంది జర్నలిస్టులకు అక్రిడేషన్, హెల్త్ కార్డులు, ఇళ్లస్థలాలు వంటి సమస్యలతో వెనుకబడి ఉన్నారు. ఐక్యంగా పోరాడితేనే హక్కుల సాధించుకోగలమని గిరిజన జర్నలిస్టులు ఒక తాటిపై వచ్చి ద్వితీయ మహాసభను విజయవంతం చేసుకోగలిగారు.మహబూబాబాద్ గుడెంలో,కొండ ప్రాంతాలలో కథలు చెబుతున్నా, జర్నలిజం వైపు ప్రజల గొంతుకను మోస్తున్నా, ఒక ప్రత్యేకమైన టిడబ్ల్యూజేఏ ద్వితీయ మహాసభ సమావేశం జరిగింది. 18 మండల, జిల్లా గిరిజన జర్నలిస్టులు, రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. వచ్చిన జర్నలిస్టులు ప్రముఖత కోసం కాదు, సంపద కోసం కాదు ఒక గొప్ప శక్తి అయినా బానోత్ లక్ష్మణ్ నాయక్ ను జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.భానోత్ లక్ష్మణ్ నాయక్ ని అందరూ ప్రేమగా అన్నా అని పిలిచే వారు. 18 మండలాల జనసమూహం మధ్య నిలబడ్డ బానోత్ లక్ష్మణ్ నాయక్ . ఆయన కళ్లతో యుద్ధం చెయ్యగలడు, పోరాటలు చేయగల ధైర్యం ఉంది. పత్రికా జర్నలిస్టుల యుద్ధం అంటే ఆయుధాలతో కాదు, మాటలతో, నిజంతో, అచంచలుగా ఎదిగి ధైర్యంగా నిలబడ్డ వ్యక్తి. జిల్లా నుంచి ఎన్ని బెదిరింపులు వచ్చినా, కార్యక్రమం రద్దు అనే సందేశాలు వచ్చినా, ఆయన వెనక్కి తగ్గలేదు. ఎందుకంటే బానోత్ లక్ష్మణ్ ఒక సైన్యం ఒక వ్యక్తి మాత్రమే కాదు ఆయన సమాజ బలం.మహబూబాబాద్ జిల్లా ద్వితీయ మహాసభ జరిగే సమయంలో తుఫాను మాదిరి సందేశాలు వచ్చిన లెక్కచేయకుండా,దృఢంగా గట్టిగా ఆయన నిలబడి తన సైన్యాన్ని కాపాడుకోగలిగారు. చీకట్లు వెలుగును ఆపాలని ఎన్ని శక్తులు ప్రయత్నించినా ఆయన వెనక్కి తగ్గలేదు. ఆయన మొండిగా ముందుకు నడిచారు, ఎందుకంటే ఆయన వెనుక ఒక కుటుంబం ఉంది, కనుకనే సామ్రాజ్యం స్థాపించారు. తను ఎదిగిన తీరు చూస్తే ఈ సమాజంలో జర్నలిస్టులది ఒక రక్త సంబంధం కాకపోయినా, వారి మధ్య నమ్మక సంబంధం ఉంటుంది.అన్నా జనసమూహాన్ని లక్ష్మణ్ నాయక్ హృదయపూర్వకంగా సభ సజావుగా సాగుతుంది మీరు అదేర్య పడకండి అని జిల్లా 18 మండలాల నుంచి వచ్చిన జర్నలిస్టులకు తన సొంత అన్న తమ్ముల్లాగా చూసుకొని వారిని ధైర్యంగా ఉండండి అని సభను ముందుండి నడిపారు. ప్రతి మండల నుండి వచ్చిన మిత్రులకు, నిశ్శబ్దంగా ఉండటం సులభమైన సమయంలో కూడా నా పక్కన నిలిచిన వారికి ధన్యవాదాలు తెలిపిన మహా వ్యక్తి. మీరు నా బలం. మీరు నన్ను నిలబెట్టి మహోత్తమైన స్థానం ఇచ్చారు. కావున మిమ్మల్ని నా గుండెలో పెట్టుకొని చూసుకుంటాను అని జర్నలిస్టు మిత్రులకు ధైర్యాన్ని నింపారు. ఒక సందర్భంలో అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ ఆ ఇద్దరూ నా మిత్రులు కూడా ఉండి ఉంటే నాకు ఇంకా కొండంత బలం ఉండేది అని కంటతడి పెట్టుకున్నారు. మరియు ఆ ఇద్దరు మిత్రులు నాకు ఎల్లకాలం తోడు ఉంటారని, నేను ఉన్నంతవరకు వారు నా మిత్రులుగా ఉంటారని భావిస్తున్న అని వారికోసం ఎల్లప్పుడు ఎదురు చూస్తూ ఉంటానని తెలిపారు. ఆయన ఒక అప్రతిహత వాగ్దానం చేశారు.అది అర్ధరాత్రి అయినా, మధ్యాహ్నం అయినా, కష్టసమయం అయినా, ఆనంద సమయం అయినా నేను మీతో ఉంటాను. ఆజ్ఞాపించేందుకు కాదు, పక్కన నిలవడానికి. ఎందుకంటే నేను ఎవరిని బలవంతంగా మార్చే మనస్తత్వం కలవాడిని కాదు నిజాన్ని ఎంచుకున్న వారితో కలిసి నడవడమే నాకు తెలిసిన తత్వం కలవ్యక్తి.అందుకే అందరికి ఇష్టం బానోత్ లక్ష్మణ్ నాయక్. అందుకే అతనికి మహబూబాబాద్ జిల్లా పట్టం కట్టింది. మహబూబాబాద్ జిల్లా టిడబ్ల్యూజేఏ ద్వితీయ మహాసభ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా భానోత్ లక్ష్మణ్ నాయక్ ను ఎన్నుకున్నారు. ఆయనకి ముఖ్యం పదవి కాదు, ఒక ప్రజా ప్రతినిధిగా, జర్నలిజం అంటే ఏమిటో చూపించే ప్రతీకగా, ఆత్మ విశ్వాసంతో, ప్రజలతో కలిసి ఉండే సీనియర్ జర్నలిస్టు అతను.మహబూబాబాద్ జిల్లా టీడబ్ల్యూజేఏ ద్వితీయ మహాసభలో బానోతు లక్ష్మణ్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న అనంతరం 18 మండలాల జర్నలిస్టు మిత్రులు మాట్లాడుతూ ఆయన ఈ మహబూబాబాద్ జిల్లాలో దొరికిన ఆణిముత్యం లాంటివాడు. విశ్వాసం కలిగిన, ధైర్యవంతుడైన జర్నలిస్టును మహబూబాబాద్ గిరిజన ప్రాంత జర్నలిస్టులు తనని ఏకగ్రీవంగా ఎన్నుకున్నాం ఈ గిరిజన ప్రాంతం వెనుకబడిన జిల్లాగా పేరుపొందింది. మా బానోతు లక్ష్మణ్ నాయక్ అధ్యక్షతన మేము ఈ 18 మండలాల జర్నలిస్టులకు బానోత్ లక్ష్మణ్ నాయక్ అనే అధ్యక్షుడి సహకారంతో జర్నలిజం అనే పేరుని కలంతో నిజాన్ని రాయగల ధైర్యాన్ని ఇస్తుందని నమ్ముతున్నాం అని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా నూతన అధ్యక్షునిగా ఎన్నుకోబడిన బానోత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర నాయకులకు,నా తోటి జర్నలిస్టు మిత్రులకు ధన్యవాదాలు. నేను ఇచ్చిన హామీలు, ఇకపై నా మహబూబాబాద్ జిల్లా 18 మండలాల జర్నలిస్టులు ఏ విధంగా ఉండాలో నా మిత్రులే నిర్ణయిస్తారు. నేను సైన్యంలో ఉండే రాజుని, మీరు రాసిన గీత దాటి ముందుకు వెళ్లలేను,మీరు ఇచ్చిన తీర్పు మాత్రమే నేను శిరసావంచి పాటిస్తాను. గత కొన్ని సంవత్సరాలుగా గిరిజన జర్నలిస్టులు పడుతున్న కష్టాలను చూసి, ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేసి మీ సమస్యలకు పరిష్కారం చూపి, మీ ముందు నిలబడతానని హామీ ఇస్తున్న అని అన్నారు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.




**మరిపెడ :**యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో డోర్నకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శాగంటి సందీప్ ఆధ్వర్యంలో ఏర్పాటు 65వ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జరుపుకోవడం జరిగింది ఈ కార్య క్రమంలో స్టేట్ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ చరణ్ గౌడ్, జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ జరుపుల విజయ్, మండల యూత్ ప్రెసిడెంట్ బానోత్ నరేష్, చిన్న గూడూరు యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జక్కుల మురళి, యువజన నాయకుడు అక్కినపల్లి వెంకట్ సాయి,జిల్లా నాయకులు శ్రీపాల్ రెడ్డి మైనారిటీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అఫ్జల్, సీనియర్ నాయకులు బోర గంగయ్య, టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బాష్పంగ రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నా నీకు మేమున్నాం.సోదర ప్రేమతో కన్నీటి ఆనంద భాష్పాల నడుమ రాఖీ వేడుకలు

**చిలువేరు సమ్మన్న కు కేసముద్రం మండల ఆడబిడ్డల.రక్షా బంధన్**
**500 మంది మహిళలు రాకీలు కట్టి చిలువేరు కు ఆశీర్వాదం**



**కేసముద్రం** .:అక్కా, తమ్ముళ్ల అన్నా చెల్లెలు మధ్య ఆత్మీయ బంధానికి చిహ్నంగా నిర్వహించుకునే పండగ రక్షాబంధన్ రక్త సంబంధీకులు లేకున్నా.మన కోసం. అండగా నిలిచే అప్తుల్ని సమాజం అందిస్తుంది. అలాంటి .వారికి రాఖీ కట్టి సోదర భావాన్ని పెంపొదించుకోవడానికి రాఖీ పౌర్ణమి మంచి సందర్భం. సోదరుడంటే తోడ బుట్టిన వాడే కానక్కర్లేదు.చెల్లెమ్మా.. నేనున్నానంటూ రక్షగా నిలిచేప్రతి ఒక్కరూ సోదర సమానులే. అందుకే వారిఅనుబంధానికి ప్రతీకగా శ్రావణమాసంలో పౌర్ణమి నాడు రక్షాబంధన్ (రాఖీ) పండగ ను జరుపుకుంటారు. అటువంటీ రక్షా బంధన్ వేడుక కి నిజమైన అర్థం చెప్పారు.కేసముద్రం మండల మహిళా సోదరిమనులు.నేను అనాథ ను నాకు ఎవరు లేరు అనే సందర్భములో మేము వున్నాం అన్న నీకు అంటూ,రక్షా బంధన్ తో ఆ అన్న కి రక్ష గా నిలబడి నిజమైన తోబుట్టువులు కూడా చూపని ప్రేమను ఆదరణ ను చూపారు కేసముద్రం మహిళా మణులు.సమ్మిగౌడ్ ఫౌండేషన్.సమ్మన్నకు.ఆడబిడ్డల.రక్షాబంధన్.సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్ కేసముద్రం మండలంలో ప్రతి కుటుంబంలో పెద్ద కొడుకు లా ఆడపడుచులకి అన్న లా ఏ కష్టం వచ్చిన రెక్కలు కట్టుకొని వాలిపోయి వారికి అండగా నిలిచి నేను ఉన్నాను అంటూ ధైర్యం నింపుతారు.అలాంటి అన్న కష్టాల్లో మేము ఉండలేమా అని "రక్ష" బంధన్ కట్టి మరింత సోదర బంధాన్ని ఇచ్చి ఆనంద భాష్పాలు నింపారు..కేసముద్రం మండల కేంద్రంలో రక్షా బంధన్ వేడుకల్లో చిలువేరు సమ్మయ్య గౌడ్ కి మండలం లోని వివిధ గ్రామాల నుంచి సుమారు 500 మంది మహిళలు రాకీ లు కట్టి నీవు మాకు రక్షా నేను మీకు రక్షా అంటూ బాష్యం చెప్పారు..వారి ప్రేమ అనురాగలకి మాటలు రాక చిలువేరు కన్నీటి పర్యంతమై నా జన్మ%శీ%తా మీకు రుణపడి ఉంటానని అండగా నిలబడుతున్న ఆడబిడ్డల పాదాలకు ప్రణమిల్లి ఆశీర్వాద రక్షా ఇచ్చారు సమ్మిగౌడ్.

## దళిత వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



**మహబూబాబాద్** :మానుకోట జిల్లా కేంద్రంలోని గంగపుత్ర భవనం లో దళిత వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా నూతన కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు.సంఘం గౌరవ ముఖ్య సలహాదారులు మైదం శ్రీనివాస్, ధర్మరపు శీను శనివారం తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా కట్కూరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా వెల్తూరి పూర్ణచందర్, ఉపాధ్యక్షులుగా చింతకుంట్ల యాకాంబరం, జిన్నా లచ్చయ్య, తీగల ప్రేమ్ సాగర్, మిట్టకడుపులో మహేందర్, సహాయ కార్యదర్శులు వల్లందాసు సుధీర్ కుమార్, అంబాల కుమార్, కోశాధికారిగా ఇరుకుల్ల కిరణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్లు లేతకుల గోపి ,ఈసంపల్లి సాయికుమార్, మందవిక్రమ్, ఫ్రిడ్జ్, కార్యవర్గ సభ్యులుగా మాదాసు మహేష్, జల్లి శ్రావణ్ కుమార్ , మిడతపల్లి సురేందర్, పిడమర్తి ఉపేందర్, చింత వెంకన్న, మీడియా ఇన్చార్జి తక్కెలపల్లి శ్రీనివాస్లను నియమించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కట్కూరి ప్రసాద్ మాట్లాడుతూ. సంఘం అభివృద్ధికి, దళిత జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్న నీకు మేమున్నాం సోదర ప్రేమతో రాఖీ వేడుకలు




**నారాయణపేట్ జిల్లా /**
అన్న చెల్లెలు మధ్య ఆత్మీయ బంధానికి చిహ్నం గా నిర్వహించుకునే పండగ రక్షాబంధన్ రక్త సంబంధీకులు లేకున్నా. మన కోసం .అండ గా నిలిచే ఆప్తుల్ని సమాజం అందిస్తుంది. అలాంటి. వారికి రాఖీ కట్టి సోదర భావాన్ని పెంపొదించు కోవడానికి రాఖీ పౌర్ణమి మంచి సందర్భం. సోదరుడంటే తోడ బుట్టిన వాడే కానక్కర్లేదు.చెల్లెమ్మా, నేనున్నానంటూ రక్షగా నిలిచేప్రతి ఒక్కరూ సోదర సమానులే, రక్షాబంధన్ పండుగ సందర్భంగా నారాయణపేట్ డిపో నుంచి పెద్ద జట్రం – నర్వ రూట్ లో వెళ్లే బస్సు లో ఎంతోమంది మహిళలకు ఆనందం కలగజేసిన డ్రైవర్,వెంకటయ్య మరియు కండక్టర్,నజీర్‌కు బిజ్వార్‌లో రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేసిన మహిళలు. రాకీ లు కట్టి నీవు మాకు రక్షా నేను మీకు రక్షా అంటూ బాష్యం చెప్పారు.

# ఆకాశ్‌దీప్‌ను నిషేధించాలి బెన్ డకెట్ కోచ్ డిమాండ్ ఇంతకీ వివాదం ఏంటంటే.




భారత్-ఇంగ్లండ్ మధ్య టెస్టు సిరీస్ ముగిసింది. కానీ, చివరి టెస్ట్ వివాదం ఇప్పట్లో ముగిసేలా కనిపించడం లేదు. సిరీస్ 2-2 తేడాతో డ్రాగా ముగిసిన విషయం తెలిసిందే. ఈ సమయంలో మైదానంలో ఆటగాళ్ల మధ్య చాలా విభేదాలు కనిపించాయి. అయితే, కెన్నింగ్టన్ ఓవల్‌లో జరిగిన ఐదవ మ్యాచ్‌లో జరిగిన ఘటనపై ఇంకా చర్చ సాగుతూనే ఉన్నది. ఇది టీమిండియా బౌలర్ ఆకాశ్ దీప్‌కు సంబంధించింది. అయితే, ఇందులో ఫాస్ట్ బౌలర్ తప్పేం లేకపోయినా ఇంగ్లిష్ ప్లేయర్ బెన్ డకెట్ కోచ్ ఆకాశ్ దీప్‌ను నిషేధించాలని డిమాండ్ చేస్తున్నాడు. ఇంతకీ ఏం జరిగిందంటే.. ఓవల్ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో డకెట్‌ను ఆకాశ్ దీప్ అవుట్ చేశాడు. ఆ తర్వాత పెవిలియన్‌కు వెళ్తున్న సమయంలో ఆకాశ్ దీప్ డకెట్ భుజంపై చేసి వేసి మాట్లాడడం కనిపించింది. ఈ సమయంలో ఆకాశ్ దీప్ నవ్వుతూ ఏదో చెప్పాడు. ఇద్దరూ మంచి స్నేహితుల్లా కనిపించారు. ఈ సిరీస్‌లో డకెట్‌ను ఆకాశ్‌దీప్ పలుసార్లు అవుట్ చేశాడు.పెవిలియన్‌కు వెళ్తున్న సమయంలో డకెట్ వద్దకు చేరుకోవడంతో కేఎల్ రాహుల్ ఆకాశ్ను దూరం తీసుకువెళ్లాడు. సిరీస్ ముగిసి పోయినా ఇందుకు సంబంధించి వివాదం కొనసాగుతున్నది. పలువురు క్రికెట్ పండితులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆకాశ్‌దీప్ అలా చేసి ఉండకూడదని పేర్కొంటున్నారు. అయితే, బ్యాట్స్‌మెన్ అవుట్ అయినప్పుడు చాలా కోపంగా ఉంటారని పేర్కొంటున్నారు. ఆకాశ్‌పై ఐసీసీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. తాజాగా డకెట్ వ్యక్తిగత కోచ్ జేమ్స్ నాట్ మాత్రం కొన్ని మ్యాచుల నుంచి నిషేధించాలని టైమ్స్ ఆఫ్ ఇండియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఐసీసీని డిమాండ్ చేశారు. ఈ సిరీస్‌లో డకెట్‌నుఇదంతా సిరీస్‌లో భాగమైనా.. యువ ఆటగాళ్లు ఇలాంటి వాటి నుంచి ప్రేరణ పొందకుండా ఉండేందుకు ఆకాశ్‌దీప్‌పై నిషేధం విధించాలని.. ఈ సిరీస్‌లో డకెట్‌ను భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదన్నారు. ఈ సిరీస్‌లో డకెట్ 51.33 సగటుతో 462 పరుగులు చేశాడు. స్ట్రైక్ రేట్ కూడా 82.94గా ఉన్నది. డకెట్ చాలా ప్రశాంతమైన బ్యాట్స్‌మెన్ అని.. చాలాపో టీతత్వం అతనిలో ఉందని నాట్ తెలిపారు.

# భారత్‌కు సులువైన డ్రా



న్యూఢిల్లీ: గువాహటి వేదికగా అక్టోబర్ 6 నుంచి 11వ తేదీ వరకు జరుగనున్న బీడబ్ల్యూఫ్ వరల్డ్ జూనియర్ చాంపియన్‌షిప్‌లో ఆతిథ్య భారత్‌కు సులువైన డ్రా దక్కింది. శుక్రవారం అంతర్జాతీయ బ్యాడ్మింటన్ సమాఖ్య (బీడబ్ల్యూఎఫ్) టోర్నీకి సంబంధించిన డ్రాను విడుదల చేసింది. ఇందులో రెండో సీడ్ భారత జట్టు గ్రూపు-హెచ్‌లో హాంకాంగ్, చైనా, నేపాల్, ఘనాతో కలిసి పోటీపడనుం ది.2008 తర్వాత తొలిసారి భారత్‌లో జరుగుతున్న టోర్నీలో మొత్తం 37 జట్లు బరిలో ఉన్నాయి. ప్రతీ గ్రూపులో టాప్‌లో నిలిచే జట్టు నేరుగా క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధిస్తుంది. గ్రూపు-ఏలో టాప్‌సీడ్ థాయ్‌లాండ్‌తో పాటు డెన్మార్క్, స్లోవేనియా, కుక్ ఐస్లాండ్స్, డిఫెండింగ్ చాంపియన్ థాయ్‌లాండ్ ఉన్నాయి. ఈసారి టోర్నీలో కొత్త ఫార్మాట్‌తో పోటీలు జరుగనున్నాయి.రిలే ఫార్మాట్‌లో 45 పాయిం ట్లు చేరుకున్న టీమ్..సెట్ గెలుచుకుంటుంది. బ్యాడ్మింటన్ ఆసియా జూనియర్ చాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన ప్లేయర్లు నేరుగా బీడబ్ల్యూఎఫ్ టోర్నీలో ఆడనుండగా, మిగిలిన బెర్తులను ఈనెల 9 నుంచి 13వ తేదీ వరకు జరిగే సెలెక్షన్ ట్రయల్స్ ద్వారా ఎంపిక చేయనున్నారు.

# విరాట్ కోహ్లీ కొత్త లుక్ చూశారా రెండు నెలల విరామం తర్వాత ప్రాక్టీస్



ఇండియన్ ప్రీమియర్ లీగ్‌తర్వాత దాదాపు రెండు నెలల పాటు విశ్రాంతి తీసుకున్న టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ మళ్లీ సాధన ప్రారంభించాడు. ఐపీఎల్ తర్వాత టెస్ట్‌లకు రిటైర్మెంట్ ప్రకటించి షాకిచ్చిన కోహ్లీ గతేడాదే టీ-20లకు కూడా వీడ్కోలు పలికాడు. కోహ్లీ ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే టీమిండియాకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. అక్టోబర్ 19-25 మధ్య ఆస్ట్రేలియాలో టీమిండియా మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడబోతోంది ఆ వన్డే సిరీస్‌కు ఇంకా చాలా సమయం ఉన్నప్పటికీ కోహ్లీ ఇప్పటికే ప్రాక్టీస్ ప్రారంభించాడు. ప్రస్తుతం కుటుంబంతో కలిసి లండన్‌లోనే నివసిస్తున్న కోహ్లీ అక్కడే ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ సహాయక కోచ్ నయీమ్ అమిన్ పర్యవేక్షణలో కోహ్లీ బ్యాటింగ్ ప్రాక్టీస్ ప్రారంభించాడు. సాధన అనంతరం అమిన్‌తో కలిసి దిగిన ఫొటోను కోహ్లీ ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశాడు. తనకు సహాయం చేసినందుకు అమిన్‌కు కోహ్లీ ధన్యవాదాలు తెలియజేశాడు.ఆ ఫొటోలో కోహ్లీ కొత్త లుక్‌లో కనిపించాడు. ఆ ఫొటోలో కోహ్లీ పూర్తిగా తెల్లటి గెడ్డంతో కనిపిస్తున్నాడు. కోహ్లీ గెడ్డం ఇంతకు ముందే నెరిసినప్పటికీ దానికి రంగు వేసుకునేవాడు. అయితే ప్రస్తుతం కోహ్లీ గెడ్డానికి రంగు వేసుకోవడం మానేశాడు. గత నెలలో లండన్‌లో టీమిండియా ఆటగాళ్లతో కలిసి కోహ్లీ ఓ కార్యక్రమంలో పాల్గొన్నాడు. టెస్ట్‌లకు రిటైర్మెంట్ ప్రకటించడం గురించి కోహ్లీ ఆ కార్యక్రమంలో మాట్లాడుతూ.. గెడ్డానికి నాలుగు రోజులకు ఒకసారి రంగేసుకు ంటున్న తాను టెస్ట్‌లకు రిటైర్మెంట్ ప్రకటించకుండా ఎలా ఉంటానని వ్యాఖ్యానించాడు.

# విరాట్ కోహ్లీ ఎంఎస్ ధోని ఎవరి దగ్గర ఎక్కువ డబ్బులున్నాయో తెలుసా



భారత క్రికెట్ చరిత్రలో అత్యంత లెజెండ్ క్రికెటర్లు అయిన విరాట్ కోహ్లీ, ఎంఎస్ ధోనీ మైదానంలోనే కాకుండా సంపాదనలో కూడా ఒకరితో ఒకరు పోటీ పడుతున్నారు. వీరిద్దరూ కేవలం ఆటతోనే కాకుండా బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌లు, వ్యాపారాలు, పెట్టుబడుల ద్వారా కోట్ల రూపాయలు సంపాదించారు. 2025లో ప్రోబో నివేదిక ప్రకారం, ఈ ఇద్దరు దిగ్గజాల మొత్తం సంపద ఎంత, ఆస్తుల విలువ సుమారు %వి%127 మిలియన్లు (సుమారు రూ.1,050 కోట్లు). క్రికెట్, బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌లు, వ్యాపారాల ద్వారా కోహ్లీ భారీగా సంపాదిస్తున్నాడు. బీసీసీఐ కాంట్రాక్ట్,ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో అతని ఒప్పందం ద్వారా భారీ జీతం పొందుతున్నాడు. ప్యూమా, ఎంఆర్ఎఫ్, ఆడి, బూస్ట్ వంటి పెద్ద బ్రాండ్లతో కోట్ల రూపాయల ఒప్పందాలు ఉన్నాయి. (దుస్తుల బ్రాండ్), (జిమ్ చైన్), వన్8, డిజిట్ ఇన్సురెన్స్, బ్లూ ట్రైబ్,వంటి స్టార్టప్‌లలో పెట్టుబడులు పెట్టాడు. టెస్ట్, టీ20 క్రికెట్ నుండి రిటైర్ అయినప్పటికీ కోహ్లీ పాపులారిటీ, సంపాదన ఏమాత్రం తగ్గలేదు. ఎంఎస్ ధోనీ విషయానికి వస్తే.. ఆయన మొత్తం ఆస్తుల విలువ సుమారు %వి%123 మిలియన్లు (సుమారు రూ.1,000 కోట్లు). ధోనీ క్రికెట్‌తో పాటు వ్యాపార ప్రపంచంలోనూ తనదైన ముద్ర వేశాడు. అంతర్జాతీయ క్రికెట్ నుండి రిటైర్ అయిన తర్వాత కూడా, ధోనీ కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నాడు. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్‌గా భారీ జీతం పొందుతున్నాడు. రీబాక్, డ్రీమ్11, ఇండిగో పెయింట్స్ వంటి పెద్ద బ్రాండ్లతో బ్రాండ్ డీల్స్ ద్వారా కోట్లు సంపాదిస్తున్నాడు. సెవెన్ అనే లైఫ్‌స్టైల్ బ్రాండ్, (ఫుట్‌బాల్ జట్టు)ఫిట్‌నెస్ చైన్‌లో వాటాలు, ఇతర పెట్టుబడుల ద్వారా ధోనీ సంపాదన అధికంగా ఉంది.

# భారత్ విమానాలకు గగనతలం మూసివేత రెండు నెలల్లోనే పాక్‌కు రూ.400 కోట్ల నష్టం



పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు తలెత్తిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పాక్ )పై భారత్ పలు ఆంక్షలు విధించింది. అందుకు ప్రతిగా పాక్ సైతం భారత్‌ను దెబ్బతీయాలనే దురుద్దేశంతో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అయితే ఆ నిర్ణయాల వల్ల పాక్‌కు భారీగా నష్టం వాటిలి నట్లు తెలిసింది.పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌పై భారత్ విధించిన ఆంక్షలకు ప్రతీకారంగా భారత్ నుంచి వచ్చే విమానాలకు ఆ దేశం తన గగనతలాన్ని మూసివేసిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 24 నుంచి భారత విమానాలకు తన గగనతలాన్ని మూసివేసింది. ఈ నిషేధం ఇప్పటికీ ఇంకా కొనసాగుతోంది. అయితే, ఈ నిర్ణయం కారణంగా ఏప్రిల్ 24 నుంచి జూన్ 20 మధ్య పాకిస్థాన్ ఎయిర్ పోర్ట్స్ అథారిటీకి రూ.4.10 బిలియన్ల నష్టం (భారత కరెన్సీలో రూ.410 కోట్లు) వాటిల్లింది. ఈ విషయాన్ని పాక్ రక్షణ మంత్రిత్వ శాఖ అక్కడి అసెంబ్లీలో వెల్లడించినట్లు డాన్ నివేదించింది. పాక్ ఆంక్షల ప్రభావం రోజుకు 100 నుంచి 150 భారత్‌కు చెందిన విమానాలపై పడింది. దీని ఫలితంగా మొత్తం విమాన రాకపోకల్లో 20 శాతం తగ్గుదల నమోదైంది. దీంతో అధిక ఛార్జీల నుంచి ఆదాయం తగ్గినట్లు పాక్ మంత్రి అసెంబ్లీకి వివరించినట్లు డాన్ పేర్కొంది. ఈ నిర్ణయంతో రెండు నెలల్లోనే దాదాపు రూ.4.10 బిలయన్ల నష్టం వాటిల్లినట్లు తెలిపింది.పాక్ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం.. విమానాలు ఒక దేశ గగనతలం మీదుగా ప్రయాణించినప్పుడు ఆ దేశానికి 'ఓవర్‌ఫ్లైట్ ఫీజులు' చెల్లించాల్సి ఉంటుంది. పశ్చిమ దేశాలకు వెళ్లే భారత విమానాలు ఎక్కువగా పాకిస్థాన్ గగనతలాన్ని ఉపయోగి స్తుంటాయి. పాక్ గగనతలాన్ని వినియోగిం చుకున్నందుకు ఏటా మిలియన్ల డాలర్లు ఆ దేశానికి ఓవర్‌ఫ్లైట్ ఫీజుల కింద చెల్లిస్తుం టాయి. దీని ద్వారా పాక్‌కు ఏటా కోట్లాది డాలర్ల ఆదాయం సమకూరేది. తాజా ఆంక్షల వల్ల పాక్‌కు ఈ ఆదాయం నిలిచిపోయింది. దీని ప్రభావం పాక్ ఆర్థిక వ్యవస్థపై గణనీ యంగా ఉంటుందని ఆర్థిక వేత్తలు పేర్కొం టున్నారు పాకిస్థాన్ ఇలా భారత్ నుంచి వచ్చే విమానాలకు తన గగనతలాన్ని మూసివేయడం ఇదేమీ మొదటిసారి కాదు. జూలై 2019లో పుల్వామా ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్ తన గగనతలాన్ని మూసివేసింది. అప్పుడు దాదాపు 400 విమానాల రాకపో కలపై ప్రభావం పడింది. ఫలితంగా పాక్ 100 మిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూసింది. ప్రస్తుత చర్యతో పాక్ మరోసారి అలాంటి నష్టాలనే ఎదుర్కోవాల్సి వచ్చింది.పలు నివేదికల ప్రకారం.. పాకిస్థాన్ గగనతలం మీదుగా ప్రయాణించే బోయింగ్ 737 విమానాలు ఓవర్‌ఫ్లైట్ ఫీజుగా దాదాపు 580 డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. పెద్ద విమానాలకు ఈ ఫీజులు ఇంకా ఎక్కువగానే ఉంటాయి. తాజా నిర్ణయంతో ఓవర్ ఫ్లైట్ ఛార్జీల ద్వారానే పాకిస్థాన్ ప్రతిరోజూ దాదాపు %వి%232,000 మేర నష్టపోతోందని అంచనా. దీనికి తోడు ల్యాండింగ్, పార్కింగ్ వంటి ఇతర ఛార్జీలతో కలిపి రోజువారీ నష్టం 300,000 వరకూ ఉంటుందని అంచనా

# టారిఫ్‌లతో భారత్‌కు తిప్పలే ఈ సారి జీడీపీ 6 శాతమే : మూడీస్




దేశ జీడీపీ వృద్ధిరేటు ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) 6 శాతానికే పరిమితం కావచ్చని ప్రముఖ గ్లోబల్ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ శుక్రవారం అంచనా వేసింది. అమెరికాలోకి దిగుమతయ్యే భారతీయ వస్తూత్పత్తులపై 50 శాతం సుంకాలు అమలైతే భారత ఆర్థిక వృద్ధిరేటు 30 బేసిస్ పాయింట్లు (0.3 శాతం) పడిపోయే ప్రమాదం ఉందన్నది. టారిఫ్‌లతో భారత్‌కు తిప్పలే.. ఈ సారి జీడీపీ 6 శాతమే : మూడీస్ న్యూఢిల్లీ, ఆగస్టు 8: దేశ జీడీపీ వృద్ధిరేటు ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) 6 శాతానికే పరిమితం కావచ్చని ప్రముఖ గ్లోబల్ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ శుక్రవారం అంచనా వేసింది. అమెరికాలోకి దిగుమతయ్యే భారతీయ వస్తూత్పత్తులపై 50 శాతం సుంకాలు అమలైతే భారత ఆర్థిక వృద్ధిరేటు 30 బేసిస్ పాయింట్లు (0.3 శాతం) పడిపోయే ప్రమాదం ఉందన్నది. ఇదిలావుంటే వచ్చే ఏడాది ప్రపంచ వాణిజ్యం ట్రంప్ టారిఫ్‌లతో ప్రభావితం కాగలదని ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటీవో) హెచ్చరించింది. ట్రేడ్ గ్రోత్ అంచనా మునుపు వేసినట్టుగా 2.5 శాతంగా ఉండదని, 1.8 శాతానికే పరిమితం కాగలదన్నది. అయితే ఈ ఏడాది వాణిజ్య వృద్ధి 0.9 శాతంగా ఉండొచ్చని పేర్కొన్నది. సుంకాల భయంతో ఆయా దేశాలు పెద్ద ఎత్తున దిగుమతులకు దిగుతుండటమే ఈ వృద్ధికి కారణమని చెప్పుకొచ్చింది.మరోవైపు అమెరికా తోపాటు మరికొన్ని దేశాలతో వాణిజ్య ఒప్పం దాలకు చర్చలు జరుపుతున్నామని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. కాగా, టారిఫ్ నిర్ణయాలు విఫలమ య్యాయని ట్రంప్‌కు వచ్చే 6-9 నెలల్లో అవగతమవుతుందని ప్రధాన మంత్రి ఆర్థిక సలహాదారు మండలి సభ్యుడు నీల్‌కాంత్ మిశ్రా అన్నారు. ఇక అమెరికాతో వాణిజ్య ఒప్పందం సందర్భంగా భారత్ ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకావద్దని నీతి ఆయోగ్ మాజీ సీఈవో అమితాబ్ కాంత్ సూచించారు. యూరోపియన్ యూనియన్‌తో భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి గట్టిగా ప్రయత్నించాలని 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అర్వింద్ పనగరియా సలహా ఇచ్చారు.

# : ఐసీఐసీఐ బ్యాంక్ షాక్ ఇకపై మినిమం అకౌంట్ బ్యాలెన్స్ రూ.50 వేలకు పెంపు




మీరు ఐసీఐసీఐ బ్యాంక్ అకౌంట్ వాడుతున్నారా. అయితే ఈ వార్త మీ కోసమే. ఎందుకంటే తాజాగా ఐసీఐసీఐ బ్యాంక్ తన సేవింగ్స్ అకౌంట్ మినిమం బ్యాలెన్స్ విషయంలో కొత్త రూల్ తీసుకొచ్చింది. దీని ప్రకారం ముఖ్యంగా మెట్రో, అర్బన్ ఏరియాల్లో సేవింగ్స్ అకౌంట్‌లకు మినిమం బ్యాలెన్స్ రూ.10,000 నుంచి ఏకంగా రూ.50,000కి పెంచేసింది. ఈ కొత్త రూల్ ఆగస్టు 1, 2025 తర్వాత ఓపెన్ అయ్యే అన్ని కొత్త అకౌంట్‌లకు వర్తిస్తుంది. ఈ విషయం శనివారం బ్యాంక్ విడుదల చేసిన సర్క్యులర్‌లో స్పష్టం చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో కూడా దీంతోపాటు సెమీ-అర్బన్, రూరల్ ఏరియాల్లో కూడా మినిమం బ్యాలెన్స్ పెంచారు. సెమీ-అర్బన్ ప్రాంతాల్లో ఇప్పటి వరకు రూ.5,000 మినిమం బ్యాలెన్స్ ఉంటే, ఇప్పుడు అది రూ.25,000కి పెరిగింది. అలాగే గ్రామీణ ప్రాంతాల బ్రాంచ్‌లలో రూ.2,500 నుంచి రూ.10,000కి పెంచారు. అంటే, ఇప్పుడు ఎక్కడైనా సరే, అకౌంట్‌లో ఎక్కువ బ్యాలెన్స్ మెయింటైన్ చేయాల్సి ఉంటుంది.కొత్త సర్వీస్ ఛార్జీలు మినిమం బ్యాలెన్స్‌తో పాటు, బ్యాంక్ క్యాష్ ట్రాన్సాక్షన్ లపై కూడా కొత్త ఛార్జీలు విధించింది. ఇప్పుడు ఒక నెలలో మూడు ఫ్రీ క్యాష్ ట్రాన్సాక్షన్‌ల తర్వాత, అదనపు ట్రాన్సాక్షన్‌లకు (డిపాజిట్ లేదా విత్‌డ్రాయల్) రూ.150 వసూలు చేస్తారు. అంటే, బ్రాంచ్‌లో లేదా ఏటీఎంలో క్యాష్ డిపాజిట్ లేదా విత్‌డ్రా చేస్తే, మూడు ట్రాన్సాక్షన్‌లు ఫ్రీ, ఆ తర్వాత ఒక్కో ట్రాన్సాక్షన్‌కి రూ.150 చెల్లించాల్సి ఉంటుంది.సెలవు రోజుల్లో డిపాజిట్ చేసినాఅంతేకాదు నాన్-బ్యాంకింగ్ అవర్స్ లలో లేదా హాలిడేస్‌లో ఏటీఎం ద్వారా క్యాష్ డిపాజిట్ చేస్తే, నెలలో టోటల్ ట్రాన్సాక్షన్ రూ.10,000 దాటితే, ఒక్కో ట్రాన్సాక్షన్‌కి రూ.50 వసూలు చేస్తారు. మెట్రోలలో ఐసీఐసీఐ కాని ఏటీఎంలలో ట్రాన్సాక్షన్‌లు చేస్తే, మొదటి మూడు ఉచిత ట్రాన్సాక్షన్‌ల తర్వాత, ఫైనాన్షియల్ ట్రాన్సా క్షన్‌కి రూ.23, నాన్-ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్‌కి రూ.8.50 ఛార్జ్ చేస్తారు. ఈ లిమిట్ ఫైనాన్షియల్, నాన్-ఫైనాన్షియల్ ట్రాన్సా క్షన్‌లను కలిపి కౌంట్ చేస్తారు. మెయింటైన్ చేయకపోతే ఎలాఆగస్టు 1, 2025 తర్వాత కొత్తగా అకౌంట్ ఓపెన్ చేసినవాళ్లు ఈ కొత్త మినిమం బ్యాలెన్స్ రూల్స్‌ని తప్పక పాటించాలి. ఒకవేళ ఈ బ్యాలెన్స్ మెయింటైన్ చేయకపోతే, పెనాల్టీ చెల్లించాల్సి వస్తుంది. ఐసీఐసీఐ బ్యాంక్‌లో మినిమం బ్యాలెన్స్‌ని క్వార్టర్లీ బేసిస్‌లో ట్రాక్ చేస్తారు. అంటే, మీ అకౌంట్ బ్యాలెన్స్ రూ.50,000 కంటే తక్కువగా ఉన్న రోజులు (షార్ట్‌ఫాల్ డేస్) ఉన్నా, ఆ క్వార్టర్‌లో మిగిలిన రోజుల్లో ఎక్కువ బ్యాలెన్స్ మెయింటైన్ చేస్తే, సగటు బ్యాలెన్స్ లిమిట్‌లోకి వస్తే పెనాల్టీ ఉండదు. కాబట్టి, మీ అకౌంట్ బ్యాలెన్స్‌ని క్వార్టర్‌లో సరిగ్గా బ్యాలెన్స్ చేసుకుంటే సరిపోతుంది.ఉద్యోగం పోయిన తర్వాత లోన్ చెల్లించాలా? మారటోరియం?ఆగస్టులో 15 రోజులు బ్యాంకులకు సెలవులు.


## హ్యాపీ బర్త్‌డే బావగారు మహేష్ బాబుకు శిల్పా శిరోద్కర్ పుట్టినరోజు శుభాకాంక్షలు

టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేష్ బాబు నేడు 50వ వసంతంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయనకు సోషల్ మీడియా వేదికగా విషెస్ వెల్లువెత్తుతున్నాయి. అభిమానులతో పాటు సినీ ప్రముఖులు, కుటుంబ సభ్యులు సోషల్ మీడియా వేదికగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబుకు ఆయన మరదలు, ప్రముఖ నటి శిల్పా శిరోద్కర్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు." పుట్టినరోజు శుభాకాంక్షలు బావగారు. మీ మంచితనంతో మాకు ఎప్పుడూ స్ఫూర్తినిస్తుంటారు. ప్రతి సంవత్సరం మీకు ఇలాగే మంచి జరగాలని కోరుకుంటున్నాను. లవ్ యూ అంటూ శిల్పా రాసుకోచ్చింది. దీనితో పాటు ఒక ఫొటోను జత చేసింది. ఇక శిల్పా పోస్ట్ చేసిన ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



## మీ ఓపికకు ధన్యవాదాలు మహేష్ బాబు అభిమానులకు రాజమౌళి విజ్ఞప్తి

సూపర్‌స్టార్ మహేశ్ బాబు బర్త్‌డే సందర్భంగా ఆయన నటిస్తున్న %యావీదీ%29 ప్రాజెక్ట్ నుంచి అప్‌డేట్ రాబోతున్నట్లు అందరూ ఎదురుచూసిన విషయం తెలిసిందే. అభిమానులు ఎదురుచూసినట్లే రాజమౌళి ఈ ప్రాజెక్ట్ నుంచి క్రేజీ అప్‌డేట్‌ను పంచుకున్నారు. ఈ మూవీ ఫస్ట్‌లుక్‌ని ఈ ఏడాది నవంబర్‌లో విడుదల చేయబోతున్నట్లు ప్రకటించాడు. ఈ సందర్భంగా ఒక పోస్టర్‌ని పంచుకున్నాడు. ఈ సందర్భంగా మూవీ లవర్స్‌ని, మహేశ్ బాబు అభిమానులను ఉద్దేశించి ఒక లెటర్‌ను విడుదల చేశాడు.సినీ ప్రియులకు, మహేష్ బాబు అభిమానులకు నమస్కారం. 29 ప్రాజెక్ట్ షూటింగ్ ప్రారంభించి చాలా కాలం అయ్యింది. ఈ సినిమా గురించి తెలుసుకోవాలని మీరు చూపిస్తున్న ఆసక్తికి ధన్యవాదాలు. అయితే ఈ ప్రాజెక్ట్ భారీ స్థాయిలో తెరకెక్కబోతుంది కాబట్టి.. కేవలం కొన్ని ఫోటోలు లేదా ప్రెస్ మీట్లతో దీని గురించి పూర్తి వివరాలు చెప్పడం సాధ్యం కాదు. దీన్ని భారీఎత్తున రూపొందిస్తున్నాం. నవంబర్ 2025లో మహేశ్ లుక్‌ను విడుదల చేస్తాం. గతంలో ఎప్పుడూ చూడని విధంగా ఈ చిత్రం ఉండబోతుంది. మీ సహనానికి అంటూ రాజమౌళి రాసుకోచ్చాడు.






## రజనీకాంత్ 'కూలీ'కి ప్రపంచవ్యాప్తంగా సాలిడ్ క్రేజ్ పవర్ హౌజ్ పాటకి సింగపూర్ పోలీస్ పర్‌ఫార్మెన్స్

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'కూలీ' విడుదలకు ఇంకా ఐదు రోజుల సమయం మాత్రమే మిగిలి ఉంది. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వస్తోన్న ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు సినీ ప్రియులని ఎంతగానో ఆకట్టుకున్నాయి. దాంతో సినిమా ప్రీ రిలీజ్ హైప్ మరో స్థాయికి వెళ్లిపోయింది. ఈ సారి బాక్సాఫీస్ దగ్గర రజనీ మాస్ ఫైర్ గ్యారంటీ అని అభిమానులు ధీమాగా చెబుతున్నారు. ఈ సినిమాకు భారత్‌లో మాత్రమే కాదు, విదేశాల్లోనూ సూపర్ రెస్పాన్స్ వస్తోంది. నార్త్ అమెరికాలో ఇప్పటికే 'కూలీ' అడ్వాన్స్ బుకింగ్స్ ద్వారా %వి%1.5 మిలియన్ (సుమారు ?12.5 కోట్లు) వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాలు వెల్లడిస్తున్నాయి.ఇది ఓ దక్షిణాది సినిమా ఓపెనింగ్ సాధించిన భారీ ఫిగర్ అనే చెప్పాలి. ఈ రేంజ్ బుకింగ్స్ చూస్తుంటే, తొలి రోజునే భారీ ఓపెనింగ్ వసూళ్లు దక్కడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ చిత్రంలో రజనీకాంత్‌కు తోడుగా నాగార్జున, ఉపేంద్ర, సత్యరాజ్, అమీర్ ఖాన్, శ్రుతి హాసన్ వంటి భారీ తారాగణం నటిస్తోంది. ఒక్కో పాత్ర కూడా ఓ స్పెషల్ హైలైట్‌గా నిలిచేలా డిజైన్ చేసినట్టు తెలుస్తోంది. ఇప్పటివరకు సినిమాకు సంబంధించి విడుదలైన పాటలు, మ్యూజిక్ హైప్ క్రియేట్ చేశాయి. ప్రత్యేకంగా "పవర్ హౌస్" సాంగ్‌కు వచ్చిన రెస్పాన్స్ సినిమాపై హైప్‌ను రెట్టింపు చేసింది. ఈ చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్ గా పని చేసిన అనిరుధ్ మరోసారి తన మ్యాజిక్ చూపించనున్నాడు. అయితే పవర్ హౌజ్ పాటకు సింగపూర్ పోలీస్ ఫోర్స్ తమ ఇన్ స్టాలో ఓ క్రేజీ వీడియో షేర్ చేసి సినీ ప్రియుల ఆనందాన్ని రెట్టింపు చేశారు. కూలీ చిత్రంలోని పవర్ హౌస్ పాటకు సింగపూర్ పోలీసులు విభిన్నంగా వైబ్ సెట్ చేసిన వీడియో నెట్టింట చక్కర్లు కొడుతుంది. ఇక ఈ వీడియో చూసిన తలైవా అభిమానులు ఇది కదా రజనీ క్రేజ్ అంటే అని ఫుల్ ఖుషీ అవుతున్నారు. ప్రస్తుతం సింగపూర్ పోలీసుల వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. సన్ పిక్చర్స్ సంస్థ నిర్మించిన ఈ భారీ మల్టీ స్టారర్ ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. రజనీ అభిమానులకు ఆ రోజు పండగే అని చెప్పాలి. చాలా రోజుల తర్వాత థియేటర్స్ అన్నీ కళకళలాడనున్నాయి. అయితే రిలీజ్ రోజు కూలీ ఏ రేంజ్‌లో రికార్డులు క్రియేట్ చేస్తుందో చూడాలి!




## ఆ ఒక్క వ్యాయామంతో ఈ స్టార్ హీరోయిన్ ఏకంగా రి కేజీలు బరువు తగ్గిందా

టాలీవుడ్ ప్రేక్షకులకు "నేను శైలజ" చిత్రం ద్వారా పరిచయమైన కీర్తి సురేష్, "మహానటి" సినిమా ద్వారా తన అద్భుత నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ చిత్రం ఆమెకు నేషనల్ అవార్డును కూడా తెచ్చి పెట్టింది. మహానటి పాత్రకి మరింత జీవం పోసేందుకు, సావిత్రి జీవితంలో ఉన్న మార్పులను ప్రతిబింబించేందుకు కీర్తి నిజంగానే కొంత బరువు పెరగాల్సి వచ్చింది. ఈ విషయాన్ని తానే స్వయంగా వెల్లడిస్తూ, సినిమా పూర్తయ్యిన తర్వాత కూడా కొన్నాళ్లు బొద్దుగా ఉన్నానని తెలిపింది. "అప్పుడు షూటింగ్‌కి వెళ్లి, వచ్చి తినేసి నిద్రపోయేదానిని. ఆ అలవాటు కారణంగా కొద్దిగా లావయ్యాను" అంటూ ఓపెన్‌గా చెప్పుకొచ్చింది. అయితే, ఈ జీవనశైలి ఆరోగ్యానికి మంచిది కాదని గుర్తించిన కీర్తి, తన ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టింది. కేవలం 9 నెలల్లోనే సుమారు 8 నుండి 9 కిలోల వరకు బరువు తగ్గిన ఆమె, దీని వెనుక ఉన్న రహస్యాన్ని కూడా చెప్పింది."రోజుకు కనీసం గంటసేపు కార్డియో చేస్తూ, సాధారణ డైట్ పాటించాను. అందులో ఎలాంటి క్రాష్ డైట్లు లేవు.. లైఫ్‌స్టైల్‌కి తగ్గట్టు ప్లాన్ చేసుకున్న డైట్ మాత్రమే," అని కీర్తి వెల్లడించింది. కార్డియో వ్యాయామం చేయడం వలన దాని ప్రభావం కాళ్లు, ఛాతి, బ్యాక్‌పై పడుతుంది. ఈ వ్యాయామం వాకింగ్, జాగింగ్, సైక్లింగ్, స్విమ్మింగ్ చేయడం వంటివి. కార్డియో వ్యాయామం ద్వారా కీర్తి సురేష్ బాగానే తగ్గింది. ప్రస్తుతం తక్కువ బరువుతో ఫిట్‌గా కనిపిస్తున్న కీర్తి సురేష్, తాను పెట్టిన కృషి ఫలించి ఫ్యాన్స్‌ను మళ్లీ ఆకట్టుకుంటోంది. ఆమె డెడికేషన్ ఇప్పుడు పలువురికి ఇన్స్పిరేషన్‌గా మారుతోంది.కీర్తి సురేష్ తన కెరియర్‌లో నేను శైలజ చిత్రం తర్వాత నేను లోకల్, మిస్ ఇండియా, గుడ్ లక్ సఖి, సర్కారు వారి పాట, రంగ్ దే వంటి హిట్ చిత్రాల్లో నటించి ప్రశంసలు అందుకుంది. హిట్టు, ప్లాపులతో సంబంధం లేకుండా వరుస సినిమాలతో ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుంది కీర్తి. ఇటీవలే ఉప్పు కప్పురంబు సినిమాతో హిట్టు అందుకుంది. .. గతేడాది వివాహ బంధంలోకి అడుగు పెట్టిన కీర్తి సురేష్.. పెళ్లి తర్వాత కూడా సినిమాలు చేస్తూ బిజీగా గడుపుతుంది. అయితే ఆమె ఓ చిత్రంలో వేశ్యగా కనిపించను ఒదంటూ ఇటీవల జోరుగా వార్తలు వచ్చాయి. దానిపై క్లారిటీ రాలేదు.



## నితిన్‌తో పూజా విక్రమ్ సక్సెస్ మ్యాజిక్ వర్కవుట్ అవుతుందా

నితిన్‌విక్రమ్ కె.కుమార్ కలయికలో ఇష్క్ సినిమా వచ్చిన సంగతి తెలిసిందే? ఆ సినిమా ఎంత పెద్ద హిట్టో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. పదేళ్ల వరుస ఫ్లాపుల్లో ఉన్న నితిన్‌కు ఈ చిత్రం హిట్ ఇచ్చింది. దాంతో నితిన్ మళ్లీ బౌన్స్‌బ్యాక్ అయ్యాడు. ఇప్పుడు మళ్లీ ఈ కాంబినేషన్ రిపీట్ అవుతోన్న విషయం తెలిసిందే! యు.వి క్రియేషన్స్ సంస్థ నిర్మించనుంది. కాంబినేషన్‌లో ఓ చిత్రం రూపుదిద్దుకోనుంది. యూవీ క్రియేషన్స్ ఈ చిత్రాన్ని నిర్మించనుంది. ఇందులో నితిన్ సరసన హీరోయిన్‌గా పూజా హెగ్డే ఖరారయ్యే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. అంతా అనుకున్నట్లే జరిగితే నితిన్‌తో పూజా హెగ్డే కలిసి నటించడం ఇదే మొదటిసారి. ఇప్పటికే మేకర్స్ పూజాతో చర్చలు మొదలు పెట్టారని తెలుస్తోంది. నితిన్ ఇప్పుడు మళ్లీ ఫ్లాపుల్లో ఉన్నాడు. తనకు విక్రమ్ మళ్లీ మంచి సినిమా ఇస్తాడని నమ్మకంతో ఉన్నారు నితిన్. ఇది స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్‌లో సాగే కథ. ఇందులో నితిన్ హార్స్ రైడర్‌గా కనిపించబో తున్నాడు. అందుకోసం గుర్రపు స్వారీ కూడా నేర్చుకుంటున్నాడు. 'స్వారీ' అనే పేరు పరిశీలనలో ఉంది. ఇప్పటికూ కథ లాక్ అయింది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పను?ని జరుగుత ్ఌన్నాయి. త్వరలో సెట్స్‌కి వెళ్లబోతోందీ సినిమా.





## సత్య దేవ్ నటించిన 'అరేబియా కడలి' సిరీస్ అలరించిందా


**ఓటీటీ రివ్యూ: 'అరేబియా కడలి' స్ట్రీమింగ్**

**నటీనటులు:** సత్యదేవ్, ఆనంది, నాజర్, రవివర్మ, పూనమ్ బజ్వా, అమిత్ తివారీ, దలీప్ తాహిల్, రఘు బాబు, అలోక్ జైన్, ప్రత్యూష, హర్ష రోషన్, వంశి కృష్ణ, కోట జయరాం తదితరులుసాంకేతిక నిపుణులు:రచన: క్రిష్, చింతకింది శ్రీనివాసరావు, సినిమాటోగ్రాఫర్: సమీర్ రెడ్డి, సంగీతం: నాగవెల్లి విద్యాసాగర్, ఎడిటర్: చాణక్య రెడ్డి తూరుపు, నిర్మాతలు: వై రాజీవ్ రెడ్డి, జె.సాయిబాబు, క్రియేటర్: క్రిష్ జాగర్లమూడసత్యదేవ్ విలక్షణ నటుడు. అతను ఎంచుకునే కథలు, పాత్రలు విభిన్నంగా ఉంటాయి. హీరోగానే కాకుండా, సపోర్టింగ్ రోల్స్, విలన్ ఇలా పాత్ర ఏదైనా వంద శాతం ఎఫర్ట్ పెడతారు. తాజాగా ఆయన 'అరేబియా కడలి' అనే వెబ్ సిరీస్‌లో నటించారు. క్రిష్ సూపర్‌విజన్‌లో వీవీ సూర్య కుమార్ దర్శకత్వం వహించారు. ఎనిమిది ఎపిసోడ్స్‌గా రూపొందిన ఈ సిరీస్ శుక్రవారం నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. మత్స్యకారులు జీవన విధానం, కష్టాల నేపథ్యంలో రూపొందిన ఈ సిరీస్ ప్రేక్షకులను మెప్పించిందా లేదా అన్నది చూద్దాం.ఆంధ్రప్రదేశ్‌లోని చేపల వాడకు చెందిన నురగల బదిరి (సత్యదేవ్) మత్స్యకార కుటుంబానికి చెందిన వాడు. కుల వృత్తి అయిన చేపలు వేటకు వెళ్తుంటాడు. అలాగే పక్క గ్రామం మత్స్యవాడకు చెందిన గంగతో (ఆనంది) ప్రేమలో పడతాడు. కడలి ఒడ్డున వారి జీవితాలు సాగాలంటే ఇతర ప్రాంతాలకు చేపల వేటకు వెళ్లాల్సిందే! అలా గుజరాత్‌కు వెళ్లిన బదిరి బృందం సముద్రంలో ఎదురైన పరిస్థితుల దృష్ట్యా నిబంధనలను ఉల్లంఘించి పాకిస్థాన్ బోర్డర్‌లోకి వెళ్లి అక్కడ పోలీసులకు దొరికిపోతారు. తనకు సంబంధించిన వారంతా పాకిస్తాన్‌లో చిక్కుకుపోయారని తెలుసుకున్న గంగ ప్రియుడితోపాటు ఆ ఇరు గ్రామాల వారిని విడిపించడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తుంది. అసలు విశాఖ తీరాన్ని వదిలి ఆ జనాలు గుజరాత్ వెళ్లి చేపల వేటకు ఎందుకు వెళ్లారు? పాకిస్థాన్‌లో చిక్కుకున్న తర్వాత ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారు? వారు తిరిగి వెనక్కి ఎలా వచ్చారు? బదిరి, గంగ ప్రేమకథ సుఖాంతం అయిందా? అయితే అది ఫీచర్ సినిమా కావడంతో నిడివికి తగ్గట్టు చూపించారు. ఇక్కడ ఓటీటీ రీస్ కావడంతో కథను విపులంగా చెప్పడానికి ్తల కింద నలిగిపోవడం ఇవన్నీ హృద్యంగా మేకర్స్ తెలిసి ప్రభుత్వమే తిరిగి వచ్చేలా చేయడానికి ఇందులో సోషల్ మీడియా కీలక పాత్ర పోషించింది. నటించారు అనడం కంటే ఆ పాత్రకు వంద శాతం యాప్ట్ అయ్యారు అనొచ్చు. నటన పరంగానే కాకుండా అతని వాయిస్ కూడా చాలా సన్నివేశాల్లో ఎలివేషన్ ఇచ్చింది. ఆనందికి ఈ మధ్యకాలలో దక్కిన మంచి పాత్ర ఇది. ఓ రకంగా చెప్పాలంటే పవర్‌ఫుల్ పాత్రే. నాజర్, రవివర్మ, పూనమ్ బజ్వా, అమిత్ తివారీ, దలీప్ తాహిల్ పాత్రలు హుందాగా చక్కని నటన రాబట్టుకున్న క్రెడిట్ దర్శకుడికే దక్కుతుంది. ఇక కెమెరా వర్క్ పరంగా సమీర్ రెడ్డి కూడా చక్కని పనితీరు కనబర్చారు. చాణక్య రెడ్డి తూరుపు ఎడిటింగ్ బావుంది. కానీ పాకిస్థాన్ సన్నివేశాలు, వేట నేపథ్యంలో సాగే సన్నివేశాలకు కొన్నింటిని కట్ చేయవచ్చు. 2, 5, 7 ఎపిసోడ్స్‌లో కాస్త ల్యాగ్ అనిపించేలా ఉన్నాయి. దర్శకుడికిది తొలి వెబ్ సిరీస్. చిన్నచిన్న పొరపాట్లు ఉన్నా అతను చెప్పాలనుకున్న ఎమోషన్‌ని వంద శాతం చెప్పగలిగాడు. క్రిష్ సూపర్‌విజన్ కూడా ఈ సినిమాకు బాగా ఉపయోగపడింది. భావోద్వేగ సన్నివేశాలను పండించడంతో క్రిష్ దిట్ట. ఇందులో ఆయన మార్క్ స్పష్టంగా కనిపించింది. కొన్ని ఎపిసోడ్స్‌తోపాటు ఆయన తాలుక రాత%-%తీత కనిపించింది. 'తండేల్' రూపంలో ఈ కథను చూసినా ఈ కథలో ఇంకాస్త డెప్త్ ఉంది. దర్శకుడు ప్రతి సీన్‌ను విపులంగా చెప్పాడు %-% చూపించాడు. విద్యాసాగర్ సంగీతం సిరీస్‌కు ఎసెట్. నిర్మాతలు వై. రాజీవ్‌రెడ్డి, సాయిబాబా ఎప్పటిలాగే ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు. విజువల్‌గా సినిమా గ్రాండ్‌గా ఉంది. అయితే అక్కడక్కడా సాంకేతికంగా చిన్న చిన్న లోపాలున్నాయి. విశాలమైన కడలిని చూపించే విషయంలో ఎక్కడో వీఎఫ్ఎక్స్ కాస్త వీక్‌గా అనిపించింది. లాంగ్ షాట్స్ బాగానే ఉన్నాయి. ఈ మధ్యకాలంలో వెబ్ సిరీస్‌లంటే పద్ధతి, పాడు, హద్దులు లేకుండా ఉంటున్నాయి. కానీ ఇందులో ఎక్కడా కూడా అసభ్యత, అశ్లీలతకు చోటే లేదు. ఓటీటీలో స్వచ్ఛంగా తెరకెక్కిన నిజాయతి ఉన్న తెలుగు కథ ఇది. మత్స్యకారుల కష్టాలు, ప్రేమ, భావోద్వేగాలు, దేశభక్తి... సమాహారమే ఈ సిరీస్. భారీ అంచనాలు పెట్టుకోకుండా కూల్‌గా చూడొచ్చు.




## కాంతార షూట్ మరో మరణం కారణమేంటి

కాంతార -1 షూటింగ్‌లో వరుస మరణాలు హాట్ టాపిక్‌గా మారాయి. ఇప్పటికే నాలుగు చోట్ల నలుగురు టెక్నీషియన్లు వివిధ కారణాలతో మరణించారు. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాకు పని చేసిన మరో నటుడు మరణించారు. ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్న నాటక కళాకారుడు టి ప్రభాకర్ కళ్యాణి గురువారం ఉదయం హిరియాడ్కాలోని తన నివాసంలో కుప్పకూలి మరణించారు. బ్యాంక్ ఆఫ్ బరోడాలో రిటైర్డ్ అయిన ప్రభాకర్ కాంతారాలో న్యాయవాది పాత్రను పోషించారు. కుటుంబ సభ్యులు అందించిన వివరాల ప్రకారం.. 'ప్రభాకర్ కళ్యాణి ఇంట్లో జారిపడి చికిత్స పొందుతున్నాడు. సడెన్‌గా తన చేతులు, కాళ్లు నొప్పిగా ఉన్నాయని భార్యకు చెప్పగా ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేశారు. అయితే ఇంతలోనే ఆయన మరణించాడని' కుటుంబ సభ్యులు తెలిపారు. అతడు ఒక స్టేజ్ ఆర్టిస్ట్. కాంతార కోసం దాదాపు ఒక సంవత్సరంపాటు గడ్డం పెంచారు. అయితే చివరి నిమిషంలో తనకు మొదట కేటాయించిన పాత్రను వేరే నటుడికి ఇచ్చినప్పుడు తీవ్ర నిరాశకు గురయ్యాడని సన్నిహితులు చెబుతున్నారు. శుక్రవారం సాయంత్రం అతని అంత్యక్రియలు పూర్తయ్యాయి.కాంతారలో నటించిన పలువురు నటులు చాలా చిన్న వయసులో రకరకాల కారణాలతో మరణించడంతో టీమ్ షాక్‌కు గురైంది. అందుకు కారణం ఏంటనే దిశగా రిషబ్ శెట్టి ప్రయత్నాలు చేశారు. పలువరు పండితులను కలిసి అలా ఎందుకు జరుగుతుంది? పరిష్కార మార్గం చూపమని ఆయన పండితులను కోరినట్లు వార్తలొచ్చాయి. ఇప్పటికే రాకేష్ పూజారి (36), కపిల్ (32) మే నెలలో చనిపోయారు. జూన్‌లో ప్రభాకర్ కళ్యాణి మృతి చెందడంతో కాంతార టీమ్‌తోపాటు కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపో యారు. రిషబ్ శెట్టి కథానాయకుడిగా నటించి, దర్శకత్వం వహించిన చిత్రం 'కాంతార'. పాన్ ఇండియా స్థాయిలో విడుదలై కోట్లు కొల్లగొట్టింది. ఇప్పుడు ఆ చిత్రానికి ప్రీక్వెల్‌గా కాంతార ఛాప్టర్ -1 వస్తోంది.




Printed, Published & Owned by . .sriinivas , Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001 (T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) RNI NO. APTEL/2006/18964, : .